RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 221 శనివారం, ఆగస్టు 22, 2026 , పేజీలు - 06 వెల : 3/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

# అమెరికా పర్యటన రద్దు



**హైదరాబాద్, ఆగస్టు 21:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దైంది. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. యూకే నుంచి అమెరికా వెళ్లాల్సిన ఆ యన.. అక్కడకు వెళ్లకుండానే పర్యటనను రద్దు చేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 19 నుంచి 30 వరకు పదిరోజుల పాటు విదేశాల్లో సీఎం పర్యటించాల్సి ఉంది. విదేశీ పర్యటనలో భాగంగా బ్రిటన్‌తో పాటు అమెరికాలో ఉన్న ప్రముఖ యూనివర్సిటీలను సందర్శించి విద్యా విధానం, స్కిల్ డెవలప్‌మెంట్ విషయంలో ఆయా దేశాలు ఎలాంటి విధానాలను అవలంభిస్తున్నాయనే దానిపై ముఖ్యమంత్రి అధ్యయనం చేయాల్సి ఉంది. పలు అంతర్జాతీయ యూనివర్సిటీలను సందర్శించే విధంగా షెడ్యూల్‌ను ఖరారు చేశారు.ప్రస్తుతం లండన్‌లో ఉన్న సీఎం.. అక్కడ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, లండన్ బిజినెస్ స్కూల్‌ను సందర్శించాల్సి ఉంది. 23 వరకు లండన్‌లో పర్యటించనున్న సీఎం.. అక్కడి నుంచి అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లాల్సి ఉంది. ఈనెల 29 వరకు అమెరికాలో పర్యటించి.. తిరిగి 30న హైదరాబాద్‌కు తిరిగి రావాల్సి ఉంది.

### ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు

# తీపికబురు..



**హైదరాబాద్, ఆగస్టు 21:**ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిరుపే దలకు సొంతిల్లు ఇవ్వాలన్న ఉద్దేశంతో ఇంది రమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజక వర్గం లోనూ ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వర్తింపజేస్తూ, నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసే ప్రయత్నం చేస్తుంది. విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని అంది స్తున్న తెలంగాణ సర్కార్ తాజాగా లబ్ధిదారులకు మరో శుభవార్త చెప్పింది.చివరి విడత లక్ష రూ పాయల చెల్లింపులు త్వరలోనేఇప్పటికే మొదటి దశలో ఇల్లు నిర్మించుకున్న వారికి అందాల్సిన చివరి విడత లక్ష రూపాయల చెల్లింపును త్వరలోనే అందిస్తామని ప్రకటించింది. ఈ చివరి విడత లక్ష రూపాయల చెల్లింపును ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా విడుదల చేయాలని గృహ నిర్మాణ సంస్థ నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం నుండి ప్రధానమంత్రి ఆవాస యోజన గ్రామీణ పథకం ఉంది.

### ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి

# ప్రభుత్వం సానుకూలం

### : మంత్రి సీతక్క



**హైదరాబాద్, ఆగస్టు21:** ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతినిధులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. చాలా ఏళ్లుగా వారి సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. గత ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్‌లను విధుల నుంచి తప్పించిందని మండిపడ్డారు. వారిని తిరిగి ఫీల్డ్ అసిస్టెంట్లగా తమ ప్రభుత్వం విధుల్లోకి తీసుకుందని గుర్తు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్‌ల మధ్య వేతనంలో వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సైజు, పనుల కల్పనకు ముడి పెట్టకుండా ఫీల్డ్ అసిస్టెంట్‌లందరికీ ఒకే విధంగా వేతనం ఉండేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు.అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని భరోసా కల్పించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు.. తమను ఎఫ్‌టీఈలుగా గా కన్వర్ట్ చేయాలని కోరుతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలతో చర్చించి.. త్వరలో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని వెల్లడించారు.

### కొండా సురేఖ.. కాంగ్రెస్ నుంచి వెళ్లిపోండి,

# సీనియర్ల అల్టిమేటం

**హైదరాబాద్, ఆగస్టు 21:**కొండా సురేఖ వివాదం పార్టీలో తుఫాను గా మారుతోంది. రేవంత్ మద్దతు దారులకు ఇప్పుడు సురేఖ టార్గెట్ అయ్యారు. సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల పైన మండిపడ్డారు. సురేఖ పార్టీ వీడాలని అల్టిమేటం జారీ చేసారు. లేకపోతే బహి ష్కరణ తప్పదని హెచ్చరించారు. ప్రత్యర్థి పార్టీల కోసం రేవంత్ పైన కామెంట్స్ చేయటాన్ని తప్పు బట్టారు. సమస్య ఉంటే పార్టీలో చర్చ చేయాలని.. రేవంత్ పైన విమర్శలు చేస్తే సహి ంచేది లేదని తేల్చి చెప్పారు.కాంగ్రెస్ లో కొండా సురేఖ వివాదం కొత్త మలుపు తీసుకుంది. సీఎం రేవంత్ కు మద్దతుగా పలువురు పార్టీ నేతలు రంగంలోకి దిగారు. కొండా సురేఖ పార్టీ వీడాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు బాలు నాయక్,



నాయిని రాజేందర్ రెడ్డి స్పందిస్తూ.. కొండా సురేఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని డిమాండ్ చేసారు. ఎత్తిన జెండాను దించకుండా పార్టీని అధికా రంలోకి తెచ్చింది రేవంత్ అని.. ఆయనపైన విమర్శలు చేయ డమేంటని ప్రశ్నించారు. సుస్మిత వ్యాఖ్యలపై కొండా సురేఖ స్పందించాలని డిమాండ్ చేశారు. కష్టపడుతున్న సీఎంపై బండలేస్తారా అంటూ మండిపడ్డారు. కొండా సురేఖ భాష పార్టీని ఇబ్బంది పెడుతోందని.. సమంత విషయంలో కూడా ఇలాగే మాట్లాడారని వీముల వీరేశం పేర్కొన్నారు.సురేఖ వ్యవహారంలో పార్టీలో ఆగ్రహంసీఎంపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమని వేముల వీరేశం హెచ్చరి ంచారు. 'మీ తప్పుడు భాషకు సీఎం మూల్యం చెలించాలా? మీ ఎంటర్టైన్మెంట్ కోసం పార్టీ బలి కావా లా? అధికారంలోకి రావ డానికి రేవంత్ చెమట చుక్కలు త్యాగం చేశారని చెప్పుకొచ్చారు. సీఎం నిర్ణయాలను తప్పు పట్టడం దుర్మార్గం.

# పోలీసు స్టేషన్లో రాహుల్

### ప్రియాంక మెరుపు ధర్నా పెల్లెట్ల ప్రయోగంపై పట్టు..!

**ఢిల్లీ :** ఢిల్లీలో గత నెల 20వ తేదీన కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించిన పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై పోలీసులు చేసిన దాడుల్లో పెల్లెట్ గన్ లను ప్రయోగించారు. దీంతో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. అయితే వీటిపై ఇప్పటివరకూ పోలీసులు ఎఫ్ఐఆర్ లు నమోదు చేయలేదు. ఈ నేపథ్యంలో అలా పెల్లెట్ గన్ ఫైరింగ్ లో గాయపడిన ఓ విద్యార్థిని తీసుకుని ఇవాళ లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ నేరుగా పోలీసు స్టేషన్ కు వెళ్లారు. అక్కడ ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై పోలీసుల్ని ప్రశ్నించారు. అయినా పోలీసులు మాత్రం ఎఫ్ఐఆర్ నమోదుకు నిరాకరించారు.దీంతో రాహుల్, ప్రియాంక, మరో కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్ తో కలిసి పార్లమెంట్ స్ట్రీట్ పోలీసు స్టేషన్ ఆవరణలోనే ధర్నాకు దిగారు. పోలీసులు పెల్లెట్ గన్ ల ప్రయోగంపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేంతవరకూ కదిలేది లేదంటూ వీరు అక్కడే భైఠాయించారు. దీంతో



పోలీసులు ఉన్నతాధికారుల్ని సంప్రదించారు. ఇప్పటికే సుప్రీంకోర్టు ఈ పెల్లెట్ గన్ ల ప్రయోగంపై విచారణ జరుపుతున్న నేపథ్యంలో తాము ఎఫ్ఐఆర్ నమోదు చేయడం నిబంధనలకు విరుద్ధమని పోలీసులు కాంగ్రెస్ నేతలకు తెలిపారు. దీంతో సంతృప్తి చెందని రాహుల్, ప్రియాంక ధర్నా కొనసాగించారు.మరోవైపు ఒత్తిడి అంతకంతకూ పెరుగుతుండటంతో పార్లమెంట్ స్ట్రీట్ పోలీసులు ఫిర్యాదు దారు అయిన సాహిల్ నుంచి ఫిర్యాదు తీసుకుని ఆమోదించినట్లు ఓ ప్రకటన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రాహుల్.. పెల్లెట్ గన్ ల ప్రయోగంపై ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయడం లేదని పోలీసుల్ని ప్రశ్నించారు. పోలీసులు తాము పెల్లెట్ గన్ లు వాడలేదని చెప్పడంపై స్పందిస్తూ.. పోలీసులు కాకపోతే ఇంకెవరు వాడారని నిలదీశారు. ఈ కేసులో దర్యాప్తు అధికారి ఎవరని రాహుల్ ప్రశ్నించారు. తమకు ఉన్నతాధికారుల నుంచి ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా ఆదేశాలు ఉన్నట్లు పార్లమెంట్ స్ట్రీట్ స్టేషన్ పోలీసులు రాహుల్ గాంధీకి తెలిపారు. దీనిపై స్పందించిన రాహుల్.. అసలు ఈ కేసులో హోంమంత్రి అమిత్ షాను ఎందుకు బాధ్యుడిని చేయడం లేదని అడిగారు.

### తమిళనాడులో ఎమ్మెల్యేలకు

# కార్లు ఇస్తామన్న సీఎం విజయ్..



**తమిళనాడు :** తమిళనాడు ఎమ్మెల్యేలకు కార్లు ఇస్తామంటూ సీఎం విజయ్ ఇటీవల ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయంపై ప్రతి పక్ష డీఎంకే అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ప్రతిపాదనను తాము వ్యతిరేకిస్తున్నట్లు ప్రతిపక్ష నేత ఉద య నిధి స్టాలిన్ ప్రకటించారు. ఈ మేరకు శుక్రవా రం అసెంబ్లీలో ప్రకటించారు. తమిళనాడులోని 234 మంది ఎమ్మెల్యేలకు కార్లు, పెట్రోల్, డ్రైవర్ అలవెన్సుల కింద మరో రూ.75,000 ఇస్తామని సీంఎ విజయ్ గత బుధవారం అసెంబ్లీలో ప్రకటించారు.అవినీతికి ఆస్కారం లేకుండా, కార్లు లేని ఎమ్మెల్యేలకు ఉపయో గపడేలా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అయితే, ఈ నిర్ణయంపై డీఎంకే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రాష్ట్రంలో అప్పుల్లో ఉందని చెబుతున్న ప్రభుత్వం ఇలా ఎమ్మెల్యేలకు కార్లు అందివ్వడం ఏంటని ఉదయనిధి స్టాలిన్ ప్రభుత్వాన్ని నిలదీశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తమ డీఎంకేకు చెందిన 59 మంది ఎమ్మెల్యేలు ప్రభుత్వం ఇచ్చే కార్లు తీసుకోబోరని ఆయన అన్నారు. తమ పార్టీ అధినేత ఎంకే స్టాలిన్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉదయనిధి అసెంబ్లీ వేదికగా వెల్లడించారు.అయితే, ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఎమ్మెల్యేలకు మాత్రమే ఆ వాహనాల్ని అందజేయాలని సూచించారు. ఈ అంశాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని, నిజంగా అవసరమైన ఎమ్మెల్యేలకు మాత్రమే వాహనాలు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా ప్రభుత్వం ఖర్చులు తగ్గించడానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వాహనాలు ఇచ్చే ముందు ఎమ్మెల్యేల ఎలక్షన్ అఫిడవిట్లు చేశారు.

### చిత్ర పరిశ్రమలో విషాదం..

### దిగ్గజ నటి 'షావుకారు జానకి'

# కన్నుమూత! ?



**హైదరాబాద్, ఆగస్టు21:**భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసిన అలనాటి ప్రముఖ సీనియర్ నటి 'షావుకారు' జానకి (94) తుది శ్వాస విడిచారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రిలో డిసెంబర్ 12, 1931న జన్మించిన ప్రారంభించారు.

### స్థానిక ఎన్నికల కోసం జనసేన కమిటీ..

# బాలినేనికి నో ఛాన్స్..!

**అమరావతి :** స్థానిక ఎన్నికలపై జనసేన పార్టీ ఫోకస్ పెంచింది. స్థానిక ఎన్నికల్లో జనసైనికుల ఆత్మగౌరవం నిలబెడతామని గురువారం నాటి సమావేశంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. అలాగే స్థానిక ఎన్నికలలో అనుసరించాల్సిన విధి విధానాల తయారీకి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు కూడా. తాజాగా జనసేన పార్టీ14 మందితో స్థానిక సంస్థల ఎన్నికల విధివిధానాల రూపకల్పన కమిటీని ప్రకటించింది. ఇందులో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పేరు లేకపోవటం ప్రాధాన్యం సంతరించుకుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ విషయమై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గురు వారం ముఖ్య నేతలతో చర్చించారు. తాజాగా స్థానిక సం స్థల ఎన్నికల విధి విధానాల రూపకల్పనకు 14 మందితో ప్రత్యేక



కమిటీని పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధినాలు, క్షేత్రస్థా యిలో పార్టీ శ్రేణుల ఆలోచనలను పరిగణనలోకి తీసుకుంటుంది. కమిటీలో మండలి బుద్ధ ప్రసాద్, టి.శివశంకర్, కందుల దుర్గేష్, వల్లభనేని బాలశౌరి, బొలిశెట్టి శ్రీనివాస్, దేవ వరప్రసాద్, సీహెచ్ వంశీకృష్ణ యాదవ్, లోకం మాధవి, పత్సమట్ల ధర్మరాజు, చిలకం మధుసూదన్ రెడ్డి, కొటికలపూడి గోవిందరావు, సామినేని ఉదయభాను, యనమల భాస్కర్, కొరికాన రవికుమార్ సభ్యులుగా ఉంటారని జనసేన పార్టీ అధికారికంగా ప్రకటించింది.అయితే 14 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పేరు లేకపోవటంపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. మరోవైపుబాలినేని శ్రీనివాసరెడ్డికి జనసేన జాయినింగ్స్ కమిటీ, అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు, డీలిమిటేషన్‌కు సంబంధించి ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ బాధ్యతలను అప్పగించిన సంగతి తెలిసిందే.

# రేవంత్‌కు భయమా తిరుపతి రెడ్డికి ఇబ్బందా

- దమ్ముంటే కొడంగల్ లో ఎన్నికలు నిర్వహించాలి..
- 6 గ్యారెంటీల భయంతోనే ఎన్నికలకు వెళ్లట్లేదా
- తిరుపతి రెడ్డి ప్రోటోకాల్‌పై మహిపాల్ సంచలన వ్యాఖ్యలు



**కొడంగల్, ఆగస్టు 22 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, ఆయన సోదరుడు తిరుపతి రెడ్డిపై దౌల్తాబాద్ మండల మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్ ముదిరాజ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించకుండా నామినేటెడ్ పదవులతో కాలయాపన చేస్తూ ప్రజాస్వామ్యాన్ని బలహీన పరుస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మహిపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ..

కొడంగల్‌లో ఎన్నికలు నిర్వహించే దమ్ముందా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధైర్యముంటే ఆయన సొంత నియోజకవర్గమైన కొడంగల్ లో వెంటనే సింగిల్ విండో ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సవాల్ విసిరారు. ఎన్నికలు పెడితే ఎక్కడ ఓడిపోతామోననే భయం కాంగ్రెస్ నాయకుల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల స్థానాల్లో నామినేటెడ్ వ్యక్తులను కూర్చోబెట్టి పాలన సాగించడం రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు.

**అన్న తిరుపతి రెడ్డికి ప్రోటోకాల్ రాదనే భయమా..**

ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాప్రతినిధులు గెలిచి వస్తారని, దానివల్ల ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డికి అధికారిక ప్రోటోకాల్ దక్కదనే ఉద్దేశంతోనే ఎన్నికలను వాయిదా వేస్తున్నారా అని ప్రశ్నించారు. సొంత కుటుంబ ప్రయోజనాల కోసం స్థానిక సంస్థల ఎన్నికలను ఆపడం సరికాదన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి పూర్తిగా అమలు చేసి ఉంటే, ప్రజల తీర్పును ఎదుర్కోవడానికి ఎందుకు భయపడుతున్నారని నిలదీశారు. హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆ భయంతోనే ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నారని విమర్శించారు.

**ప్రాజెక్టులను తాకట్టు పెట్టడాన్ని సహించం..**

నారాయణపేట--మక్తల్--కొడంగల్ ఎత్తిపోతల పథకం విషయంలోనూ ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల అవసరాల కోసం ఉద్దేశించిన ప్రాజెక్టులను వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టే విధానాన్ని కొడంగల్ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరని స్పష్టం చేశారువెంటనే ఎన్నికలు నిర్వహించి ప్రజల తీర్పు తీసుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని ఎదుర్కొనే ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందో లేదో కొడంగల్ ప్రజలే తేలుస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు తోక ఆశప్ప, వెంకటమ్మ, పాకిరప్పలతో పాటు మాజీ సర్పంచ్‌లు శిరీష, రమేష్, సంతోష్ కుమార్, శ్రీనివాస్, నరేష్, మారుతి, వెంక టేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీబీ రాంజీ పథకం పనులను వేగవంతం చేయాలి





- గ్రౌండ్ వాటర్ బోర్డ్ రీజియన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఎస్. విటల్

**పరిగి, ఆగస్టు 22 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** బీబీ రాంజీ పథకం కింద చేపడుతున్న భూగర్భ జల సంరక్షణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, జల నిధులను సమర్థవంతంగా వినియోగంలోకి తీసుకురావాలని గ్రౌండ్ వాటర్ బోర్డ్ హైదరాబాద్ రీజియన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఎస్. విటల్ పిలుపునిచ్చారు.గురువారం వికారాబాద్ జిల్లా పరిగి మండలం ఖుదావంద్‌పూర్ గ్రామాన్ని ఆయన సందర్శించి, డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సత్యయ్యతో కలిసి గ్రామంలో నడుస్తున్న వివిధ జల సంరక్షణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.ఎస్. విటల్ మాట్లాడుతూ.. వర్షపు నీటిని ప్రతీ బొట్టునూ ఒడిసిపట్టేలా భూగర్భ జల మట్టాన్ని పెంచేందుకు ప్రభుత్వం బీబీ రాంజీ పథకం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూనే, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం సత్యయ్య మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా నీటి సంరక్షణ నిర్మాణాలను ప్రాధాన్యత క్రమంలో చేపడుతు న్నామని, వీటితో భూగర్భ జలాలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

**అధికారుల దృష్టికి సమస్యలు తెచ్చిన.. సర్పంచ్**

గ్రామ సర్పంచ్ మోడే యాదయ్య అధికారులతో మాట్లాడుతూ.. ఖుదా వంద్‌పూర్ గ్రామంలో ఉన్న భూగర్భ జల సంరక్షణకు సంబంధించిన కొన్ని కీలకమైన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో మరిన్ని చెక్ డ్యామ్‌లు, ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న పను లకు అదనపు నిధులు మంజూరు చేసి తాగు, సాగునీటి ఎద్దడి కలగకుండా చూడాలని కోరారు. సర్పంచ్ విన్నపంపై స్పందించిన అధికారులు సమస్యల పరిష్కారానికి సానుకూలంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఉషా, ఈసీ సైదులుతో పాటు పలువురు ఇతర అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో నిర్మాణాలు కాంగ్రెస్ హయాంలో ప్రారంభోత్సవాలు

- 30 నెలల్లో కాంగ్రెస్ చేసింది ఏమీ లేదు
- సొమ్ము ఒకరిది.. సోకొకరిది
- కేసీఆర్ కష్టం.. కాంగ్రెస్ మార్క్స్..
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ కొప్పుల మహేష్ రెడ్డి

**పరిగి, ఆగస్టు 22 (తెలంగాణ డైలీ న్యూస్):** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను విస్మరించి, కేవలం గత బీఆర్ఎస్ ప్రభు త్వం కష్టపడి పూర్తి చేసిన అభివృద్ధి పనులకు రంగులు మార్చి ప్రారంభోత్స వాల డ్రామాలాడుతోందని పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి నిప్పులు చెరిగారు. "సొమ్ము ఒకరిది.. సోకొకరిది అన్నట్లుగా కాంగ్రెస్ ముఖ్య మంత్రి, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేల ప్రవర్తన తయారైందని, అసమర్థ పాలనను కప్పిపుచ్చుకోవడానికే ఇటువంటి పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విలేకరుల సమావేశంలో కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేద ప్రజలకు అత్యాధునిక ఉచిత వైద్యం అందించాలనే గొప్ప సంకల్పంతో నాటి తెలంగాణ



రథసారధి, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పరిగి నియోజకవర్గానికి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేశారు. ?90 శాతం పనులు మేమే పూర్తి చేశాం: కేసీఆర్ నాయకత్వంలో, తమ హయాంలోనే ఈ ఆసుపత్రికి సంబంధించి 90 శాతానికి పైగా నిర్మాణ పనులను పూర్తి చేశామని ధ్వజమెత్తారు. కానీ, ఈ రోజు కాంగ్రెస్ నేతలు అవే నిర్మాణాల వద్ద నిలబడి రిబ్బన్లు కట్ చేస్తూ తామేదో సాధించినట్లు ప్రచారాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

**అరకొర వసతులు.. హడావుడి ప్రారంభోత్సవాలు..**

రోగుల ప్రాణాలతో చెలగాటం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నా ఆసుపత్రిలో సరిపడా వైద్యులను, సిబ్బందిని నియమించలేదని, అవసరమైన వైద్య పరికరాలు, కనీస సౌకర్యాలు కల్పించకుండానే హడావుడిగా ప్రారంభోత్సవం చేయడానికి ముఖ్యమంత్రికి, మంత్రులకు అసలు సిగ్గుండాలని విమర్శిం చారు. ప్రజా ఆరోగ్యం కంటే తమకు ప్రచారం, స్వార్థ రాజకీయాలే ముఖ్యామను కుంటున్నారని, మౌలిక వసతులు లేని ఆసుపత్రిని ప్రారంభించి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బీఆర్ఎస్ నేతలపై అక్రమ అరెస్టులు -- గృహ నిర్బంధాలు**

ఆసుపత్రిలో ఉన్న అసౌకర్యాలను, నాణ్యతా లోపాలను ఎండగట్టడానికి, పరిశీలించడానికి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను అర్ధరాత్రి వేళ అక్రమంగా అరెస్టు చేయించడం, గృహ నిర్బంధాలు చేయడం కాంగ్రెస్ దిగజారుడుతనానికి నిదర్శనమని మండపడ్డారు.ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు పోలీసు బలగాలను వాడుకుంటున్నారని, సొంత నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులను బయటకు రాకుండా అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ భయపడుతోందని స్పష్టమవుతోందన్నారు.

**హోదాలు అడ్డుపెట్టుకుని అబద్ధాల ప్రచారాలు..**

కాంగ్రెస్ ముఖ్యమంత్రితో సహా, హోమ్ మంత్రి హోదాలో ఉన్న నాయకులు అసత్యాలను, ప్రచారం చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని ఆరోపించారు.గత ప్రభుత్వం నిర్మించిన పనులకు ప్రారంభోత్సవాలు చేయడం కాదు, దమ్ముంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పరిగి నియోజకవర్గానికి కొత్తగా తెచ్చిన నిధులు ఎంత చేపట్టిన నూతన అభివృద్ధి పనులేమిటో ప్రజల ముందు ఉంచాలని బహిరంగ సవాల్ విసిరారు. అక్రమ అరెస్టులకు, బెదిరింపులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల తరపున నిలబడి వారి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూనే ఉంటాం" అని కొప్పుల మహేష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతి నిధులు మరియు కేడర్ పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# పోలీస్ సిబ్బంది సంక్షేమమే మా ధ్యేయం



- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్, ఆగస్టు 22 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ ఉప విభాగాలో జిల్లా పోలీస్ సంఘం ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగాయి. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా జిల్లా కార్యాలయంలో జరిగిన ఎన్నికల ప్రక్రియను పరిశీలించి, ఎన్నికల ఏర్పాట్లు నిర్వహణ తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్,సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం మరియు వారి కష్టాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో సిబ్బంది సంఘం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

ఎన్నికల ప్రక్రియలో భాగంగా 50 మంది పురుష సిబ్బందికి ఒక ప్రతినిధిని, 40 మంది మహిళా సిబ్బంది కలిసి ఒక ప్రతినిధిని ఎన్నుకుంటారు. అనంతరం ఎన్నికైన ప్రతినిధులందరూ కలిసి జిల్లా సిబ్బంది సంఘం అధ్యక్షుడితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకుంటారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేష్ మీనా, జిల్లా నేర నివేదికల విభాగం సహాయ అధి కారి జనయ్య, శిక్షణ కేంద్రం సహాయ అది,కారి శ్రీనివాస్, జిల్లా భద్రతా విభాగం తనిఖీ అధికారులు నాగా ర్జున, జములప్ప ఇతర రక్షకభట అధికారులు పాల్గొన్నారు.

# ఐనాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ఎర్ర శ్రీనివాస్



**దోమ, ఆగస్టు 22 (తెలంగాణ డైలీ న్యూస్):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దోమ మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బొంపల్లి వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గ్రామ అధ్యక్షుడిగా ఎర్ర శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ అధ్యక్షుడు ఎర్ర శ్రీనివాస్ మాట్లాడూతూ..నాపై నమ్మకంతో ఎమ్మార్పీఎస్ ఐనాపూర్ గ్రామ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు మండల నాయకులకు, గ్రామ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. గ్రామంలో మాదిగల హక్కుల పోరాటానికి, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటాను. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆశయాల సాధనకు మరియు ఎస్సీ వర్గీకరణ పోరాటానికి నావంతు కృషి చేస్తాను. గ్రామంలోని అందరినీ కలుపుకొని పోతూ సంఘం బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని శ్రీనివాస్ అన్నారు.

**శ్రీనివాస్ కు పలువురి అభినందనలు**

ఐనాపూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎర్ర శ్రీనివాస్‌కు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు,యువకులు తదితరు లు పాల్గొన్నారు.

# పండగ సాయన్న జయంతి అధికారికంగా నిర్వహించాలనే నిర్ణయం హర్షణీయం

**పరిగి, ఆగస్టు 22 ( తెలంగాణ డైలి న్యూస్ )** సామాజిక విప్లవకారుడు, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి (అక్టోబర్ 22), వర్ధంతి (డిసెంబర్ 10) వేడుకలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్ తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఆయన మాట్లాడారు. పండుగ సాయన్న వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు కృషి చేసిన మంత్రి వాకిటి శ్రీహరి, బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఇతర సామాజిక పెద్దలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామంలో పండుగ



సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రజలు, ముదిరాజ్ సంఘాల నాయకులు ఎంతో ఘనంగా నిర్వహించాలని ముకుంద నాగేశ్వర్ పిలుపునిచ్చారు.

# రూపారెడ్డి హత్య ఘటనపై నిరసన ర్యాలీ

## నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి

**హనుమకొండ చౌరస్తా :** నల్గొండ జిల్లాలోని నాగార్జున హై స్కూల్ ప్రిన్సిపాల్ రూపారెడ్డి దారుణ హత్య ఘటనను తీవ్రంగా ఖండిస్తూ హనుమకొండ జిల్లా అన్‌అయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (హడుప్సా) ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు.

ఏకశిలా పార్క్ నుంచి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో హడుప్సా సభ్య పాఠశాలలకు చెందిన కరెస్పాండెంట్లు, ప్రిన్సిపల్స్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమ ప్రారంభంలో రూపారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ర్యాలీ అనంతరం హడుప్సా ప్రతినిధులు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డీఆర్వోను కలిసి వినతిపత్రం సమర్పించారు.



రూపారెడ్డి హత్యకు బాధ్యులైన వారిపై ఎలాంటి జాప్యం లేకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, దోషులకు తగిన శిక్ష పడేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో హడుప్సా అధ్యక్షుడు తక్కళ్లపల్లి బుచ్చిబాబు, జనరల్ సెక్రటరీ ఎం.సంతోష్‌రెడ్డి, ట్రెజరర్ డి.శంకర్, చీఫ్ అడ్వైజర్లు జనార్ధన్, వేణుమాధవ్, వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వర్‌రావుప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# భూమికి తగు పరిహారం చెల్లించాకే ప్రాజెక్టు పనులు చేపట్టాలి

- ఎకరానికి 50 లక్షలు, ఇల్లు, ఉద్యోగం ఇవ్వాలి..
- పార్టీ సీనియర్ నాయకులు రైతు పల్లెమోని వెంకటయ్య



చిన్నకారు రైతులకు సాగు తప్ప మరొక ప్రత్యామ్నాయ వృత్తి లేదా జీవనాధారం తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు.

**పరిగి, ఆగస్టు 22 ?పాలమూరు - రంగారెడ్డి** ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపడుతున్న లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న సయ్యద్‌పల్లి (సైదుపల్లి) రైతులకు గిట్టుబాటు నష్టపరిహారం చెల్లించిన తర్వాతే ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సయ్యద్‌పల్లి గ్రామ నివాసి పల్లెమోని వెంకటయ్య ప్రభుత్వాన్ని పట్టుబట్టి డిమాండ్ చేశారు. ?వికారాబాద్ జిల్లా, పరిగి మండలానికి చెందిన సయ్యద్‌పల్లి గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటయ్య మాట్లాడుతూ, దశాబ్దాలుగా కేవలం వ్యవసాయాన్నే నమ్ముకుని జీవిస్తున్న తమ లాంటి సన్నకారు,

**ఏడాదికి మూడు పంటలు పండే బంగారు భూములు..**

గ్రామంలోని భూములు ఎంతో సారవంతమైనవని, ప్రతి ఏటా పత్తి, మొక్కజొన్న, జొన్న, పసుపు మరియు రకరకాల కూరగాయలు పండిస్తూ ఏడాదికి మూడు పంటలు సమృద్ధిగా తీస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నిరంతరం ఆదాయాన్నిచ్చే ఇటువంటి ప్రాణప్రదమైన బంగారు భూములను ప్రాజెక్టు కోసం త్యాగం చేస్తున్నప్పుడు, రైతుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరిహారాన్ని నిర్ణయించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో ఉన్న భూమి ధరలకు అనుగుణంగా ప్రభుత్వం ఇచ్చే నష్ట పరిహారం ఉండాలని, ఆ డబ్బుతో రైతులు వేరొక చోట మళ్లీ భూమిని కొనుగోలు చేసుకుని గౌరవంగా జీవించేలా చూడాలని ఆయన కోరారు.

**సయ్యద్‌పల్లి భూ నిర్వాసిత రైతుల ప్రధాన డిమాండ్లు**

ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల సాగుభూమిని కోల్పోతున్న ప్రతి రైతుకు ఎకరానికి కనీసం 50 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలి. భూములు కోల్పోయి రోడ్డున పడుతున్న రైతు కుటుంబాల్లోని అర్హులైన, చదువుకున్న యువతకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలి. సర్వస్వం కోల్పోతున్న రైతు కుటుంబాలకు ప్రభుత్వం గ్రామంలో ఉచితంగా పక్కా ఇళ్లను నిర్మించి ఇవ్వాలి. ప్రాజెక్టు పరిధిలో భూములు కోల్పోతున్న రైతుల పేరిట ఉన్న వ్యవసాయ పంట రుణాలను ప్రభుత్వమే పూర్తిగా మాఫీ చేయాలి.రైతులు ఎప్పుడూ అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వం చేపట్టే భూసర్వేకు మరియు భూసేకరణ ప్రక్రియకు తాము పూర్తిస్థాయిలో సహకరిసామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అయితే, తమ న్యాయమైన డిమాండ్లను నెంవేర్చి, రైతు కుటుంబాల భవిష్యత్తుకు పూర్తి భరోసా ఇచ్చిన తర్వాతే రిజర్వాయర్ నిర్మాణ పనులను ప్రారంభించాలని పల్లెమోని వెంకటయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# భారత మార్కెట్‌లో విచ్చలవిడిగా నకిలీ జీఎల్‌పీ-1 మందులు హెచ్చరిస్తున్న నిపుణులు

ఊబకాయం ఒక దీర్ఘకాలిక వ్యాధి. ఈ విషయాన్ని వైద్య రంగం గుర్తించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా చికిత్సా విధానాలు, ప్రభుత్వ విధానాలు, పెట్టుబడుల్లో గణనీయమైన మార్పులు వచ్చాయి. ఈ మార్పుకు ప్రధాన కారణంగా జీఎల్‌పీ-1 మందులు నిలుస్తున్నాయి. బరువు నియంత్రణ, మధుమేహ నియంత్రణతో పాటు గుండె సంబంధిత ప్రమాదాలను తగ్గించడంలో ఇవి వైద్యపరంగా గణనీయమైన ఫలితాలను అందిస్తున్నాయి. జీఎల్‌పీ-1 మందులకు డిమాండ్ వేగంగా పెరుగుతున్న సమయంలో, వాటికి సంబంధించిన పేటెంట్ల గడువు కూడా ముగుస్తోంది. దీంతో ఈ రంగంలో తదుపరి దశ రోగుల నమ్మకాన్ని ఎలా కాపాడుకోవాలనే అంశంపై ఆధారపడనుంది.

**100 కోట్ల మందికి పైగా ఊబకాయం.**

ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల మందికి పైగా ప్రజలు ఊబకాయంతో బాధపడుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత కారణంగా ఆరోగ్య వ్యవస్థలు ఊబకాయాన్ని ఒక కీలక వైద్య సమస్యగా పరిగణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో జీఎల్‌పీ-1 చికిత్సలు కీలకంగా మారాయి. ఇవి కేవలం బరువు తగ్గడం, టైప్-2 మధుమేహం నియంత్రణకే పరిమితం కాకుండా గుండె సంబంధిత ప్రమాదాలను తగ్గించడంలో కూడా ఉపయోగపడుతున్నాయి. దీంతో పరస్పరం సంబంధం ఉన్న అనేక ఆరోగ్య సమస్యలను ఒకే చికిత్సా వర్గం ద్వారా లక్ష్యంగా చేసుకునే అవకాశం వైద్యులకు లభించింది. ప్రభుత్వాలు, ఆరోగ్య వ్యవస్థలు కూడా ఈ మార్పును గుర్తించాయి. అమెరికాలో ఆహారం, ఔషధాల పరిపాలనా సంస్థ ఆమోదించిన ఊబకాయం చికిత్సా జీఎల్‌పీ-1 మందులకు మెడికెయిడ్ ప్రిస్క్రిప్షన్లు 2019 నుంచి 2024 మధ్య ఏకంగా 546 శాతం పెరిగాయి. ఈ పెరుగుదల జీఎల్‌పీ-1 మందులు ఎంత వేగంగా ప్రధాన చికిత్సా విధానంగా మారుతున్నాయో చూపిస్తోంది. మార్కెట్ విశ్లేషకుల అంచనాల ప్రకారం 2035 నాటికి ప్రపంచ జీఎల్‌పీ-1 మార్కెట్ 190 బిలియన్ అమెరికన్ డాలర్లను దాటే అవకాశం ఉంది. ఈ గణాంకాలు ఔషధ తయారీ సంస్థలు, పెట్టుబడిదారులు, నియంత్రణ సంస్థల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఫలితంగా ఈ మార్కెట్లో వేగవంతమైన నిర్మాణాత్మక మార్పులకు పరిస్థితులు సిద్ధమవుతున్నాయి.

**తదుపరి దశ.. ఆవిష్కరణతో పోటీ..**

ఐక్యూవీఐఏ అంచనా ప్రకారం 2026 కీలక సంవత్సరంగా మారనుంది. భారత్ వంటి మార్కెట్లలో సెమాగ్లూటైడ్ పేటెంట్ల గడువు ముగియడం ప్రారంభం అయింది. పేటెంట్ల గడువు ముగిసిన తర్వాత జనరిక్, తదుపరి తరం ఔషధ తయారీ సంస్థలు మార్కెట్లోకి ప్రవేశించే అవకాశం లభిస్తుంది. తయారీ రంగంలో పోటీ పెరగడం వల్ల ధరలు తగ్గి, ప్రస్తుతం అధిక ధరల కారణంగా ఈ మందులకు దూరంగా ఉన్న ప్రజలకు ఇవి మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఇప్పటికే పలు సంస్థలు జనరిక్




మందులను విక్రయిస్తుండగా, రానున్న రోజుల్లో మరిన్ని ఔషధాలు అందుబాటులోకి రానున్నాయి.

**భారత్‌కు అవకాశం..**

బ్రెజిల్ ఇప్పటికే ఈ మార్పు ఎలా ఉంటుందో చూపించింది. అక్కడ పేటెంట్ గడువు ముగిసిన తర్వాత ఐదు కొత్త ఇంజెక్టబుల్ సెమాగ్లూటైడ్ ఉత్పత్తులకు అనుమతులు లభించాయి. ప్రత్యేక హక్కుల అడ్డంకులు తొలగినప్పుడు మార్కెట్లు ఎంత వేగంగా విస్తరించగలవో ఈ పరిణామం వెల్లడించింది. భారత్ కూడా ఇలాంటి కీలక మలుపు వద్ద నిలిచింది. తయారీ, ఔషధ సూత్రీకరణలో నమ్మకమైన ఆవిష్కరణ కేంద్రంగా ఎదగడానికి దేశానికి ఇది మంచి అవకాశం. భారత్‌లో ఇప్పటికే ఉన్న ఔషధ తయారీ మౌలిక వసతులు పెద్ద స్థాయిలో ఉత్పత్తిని పెంచేందుకు అనుకూలంగా ఉన్నాయి. అయితే అదే సమయంలో రోగులు, నియంత్రణ సంస్థలు కోరే నాణ్యత ప్రమాణాలను కూడా తప్పని సరిగా పాటించాల్సి ఉంటుంది.

**నమ్మకం దెబ్బతింటే..?**

జీఎల్‌పీ-1 మందులకు ఎక్కువ ప్రాప్యత ఒకవైపు అవకాశం అయితే, మరోవైపు ప్రమాదాన్ని కూడా పెంచుతోంది. అనేక మార్కెట్లలో నకిలీ, తప్పుడు జీఎల్‌పీ-1 ఉత్పత్తులను గుర్తించారు. మోసపూరితంగా తయారు చేసిన కంపౌండెడ్ జీఎల్‌పీ-1 మందులు, నకిలీ ఫార్ములేషన్ల విషయంలో అమెరికా ఆహారం, ఔషధాల పరిపాలనా సంస్థ వినియోగదారులు, ఆరోగ్య నిపుణులకు హెచ్చరికలు జారీ చేసింది. ఔషధ భద్రత పర్యవేక్షణ అధ్యయనాల్లో నకిలీ సెమాగ్లూటైడ్‌కు నేరుగా సంబంధించిన భద్రతా సమస్యలను కూడా గుర్తించారు. నాణ్యత హామీ వ్యవస్థలు విఫలమైతే వైద్య రంగంలో సంచలనాత్మక మార్పు ఎంత వేగంగా ప్రజారోగ్య సమస్యగా మారగలదో ఇది చూపిస్తోంది.

**ఆన్‌లైన్ మార్కెట్‌తో సమస్యలు..**

నియంత్రణకు లోబడని ఆన్‌లైన్ మార్కెట్ ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. ఉత్పత్తి ఎక్కడ తయారైందో, అందులో ఏముందో నిర్ధారించలేని పరిస్థితుల్లో రోగులు మందులు కొనుగోలు చేసే ప్రమాదం ఉంది. తక్కువ నాణ్యత కలిగిన నకిలీ ఉత్పత్తులు కూడా రోగులను ప్రమాదంలోకి నెడుతున్నాయి. ముఖ్యంగా డిమాండ్‌కు అనుగుణంగా అమలు, పర్యవేక్షణ వ్యవస్థలు అభివృద్ధి చెందని మార్కెట్లలో ఈ ముప్పు ఎక్కువగా ఉంటోంది. తప్పుదోవ పట్టించే మార్కెటింగ్, అతిశయోక్తి ప్రచారం రోగుల అంచనాలను కూడా ప్రభావితం చేస్తున్నాయి. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం ఆధారిత హైప్ క్రమంగా ఆధారాలతో కూడిన వైద్య సలహాలను పక్కకు నెడుతోంది. జీఎల్‌పీ-1 చికిత్సల్లో సరైన మోతాదు, వైద్యుల పర్యవేక్షణ అత్యంత కీలకం కావడంతో స్వయంగా మందులు వాడటం, తగిన వైద్య సూచనలు లేకుండా మందులు సూచించడం అదనపు ప్రమాదాలను సృష్టిస్తున్నాయి.

**నమ్మకాన్ని కాపాడటం.. అందరి బాధ్యత..**

జీఎల్‌పీ-1 యుగంలో రోగుల నమ్మకాన్ని కాపాడాలంటే ఔషధ సరఫరా గొలుసులోని ప్రతి వర్గం కలిసి పనిచేయాలి. నియంత్రణ సంస్థలు మరింత కఠినమైన నాణ్యత ప్రమాణాలను అమలు చేయడంతో పాటు చురుకైన పర్యవేక్షణ, బలమైన ఔషధ భద్రత పర్యవేక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. నకిలీ లేదా నాణ్యత లేని ఉత్పత్తులు రోగులకు చేరకముందే వాటిని గుర్తించే సామర్థ్యం ఈ వ్యవస్థలకు ఉండాలి. ఔషధ తయారీ సంస్థలు నైతిక మార్కెటింగ్, పారదర్శకమైన ప్రకటనలు, ఆధారాలతో కూడిన వాదనలకు కట్టుబడి ఉండాలి. అలాగే పరిశోధనలో నిరంతరం పెట్టుబడులు పెట్టి, ఈ చికిత్సలపై అందుబాటులో ఉన్న శాస్త్రీయ ఆధారాలను మరింత విస్తరించాలి.

**వైద్య నిపుణుల బాధ్యత..**

వైద్య నిపుణులు ఆధారాలతో కూడిన మందుల సూచన, రోగులకు సరైన అవగాహన కల్పించడం వంటి బాధ్యతలను నిర్వర్తించాలి. చికిత్సకు సంబంధించిన నిర్ణయాలు తమ వైద్యపరమైన పరిశీలన, నిపుణుల తీర్పు ఆధారంగానే తీసుకోవాలి. డిజిటల్ ఫార్మసీలు, ఆరోగ్య సేవా వేదికలు సురక్షితమైన, ధ్రువీకరించిన సరఫరా గొలుసులను ఏర్పాటు చేయాలి. తద్వారా నకిలీ మందుల తయారీదారులు ఉపయోగించుకుంటున్న లోపాలను తగ్గించవచ్చు. అదే సమయంలో మీడియా కవరేజీకి కూడా కీలకమైన బాధ్యత ఉంది. ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు శాస్త్రీయ ఆధారాలపై ఆధారపడిన సమాచారాన్ని అందించాల్సిన అవసరం ఉంది.

భారత్‌లోని ఔషధ తయారీ సామర్థ్యం జీఎల్‌పీ-1 మార్కెట్ పోటీకి తెరుచుకుంటున్న సమయంలో దేశానికి గణనీయమైన ప్రయోజనాన్ని అందిస్తుంది. దేశానికి దశాబ్దాలుగా దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ల కోసం భారీ స్థాయిలో నాణ్యతతో కూడిన ఔషధాలను తయారు చేసిన అనుభవం ఉంది. ఈ పునాది ఆధారంగా కఠినమైన తయారీ ప్రమాణాలను పాటిస్తూ అందుబాటు ధరల్లో అధిక నాణ్యత కలిగిన జీఎల్‌పీ-1 చికిత్సలను అందించే ప్రపంచ లీడర్ గా భారత్ ఎదగడానికి మార్గం ఉంది. అయితే ఈ అవకాశాన్ని భారత్ ఎంత వరకు ఉపయోగించుకుంటుందనేది అందుబాటు ధరలతో పాటు ప్రపంచ స్థాయి నాణ్యతను కొనసాగించడంపై ఆధారపడి ఉంటుంది. భారత్ ఈ విషయంలో విజయం సాధిస్తే అధునాతన చికిత్సలను విశ్వసనీయంగా అందించే దేశంగా అంతర్జాతీయంగా తన ప్రతిష్ఠను మరింత పెంచుకుంటుంది. ఇప్పటికే ఇతర వైద్య చికిత్సా రంగాల్లో సంపాదించిన విశ్వసనీయతను ప్రపంచ ఔషధ మార్కెట్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగాల్లో ఒకటైన జీఎల్‌పీ-1 రంగానికి విస్తరిస్తుంది.

**నకిలీ మందులతో జాగ్రత్త..**

జీఎల్‌పీ-1 యుగం దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఊబకాయంతో జీవిస్తున్న 100 కోట్ల మందికి పైగా ప్రజల ఆరోగ్య ఫలితాలను మార్చే సామర్థ్యం ఈ చికిత్సలకు ఉంది. ఈ విప్లవానికి ఆవిష్కరణలు పునాది వేశాయి. అయితే సరఫరా గొలుసులో ప్రతి దశలో రోగుల నమ్మకాన్ని కాపాడటం అత్యంత కీలకం. పోటీ పెరగడం ద్వారా జీఎల్‌పీ-1 మందులు మరింత అందుబాటులోకి వస్తున్న కొద్దీ బాధ్యత కూడా పెరుగుతుంది. ప్రతి రోగికి శాస్త్రీయ ఆధారాలు ఉన్న, నాణ్యతతో కూడిన, సమగ్రతను కాపాడే, పటిష్టమైన నియంత్రణలో ఉన్న చికిత్సలు అందాలని నిపుణులు చెబుతున్నారు. రోగులు కూడా మార్కెట్‌లో అందుబాటులో ఉన్న అన్ని రకాల సెమాగ్లుటైడ్ మందులను వాడకూడదని, నిపుణులైన వైద్యులు సూచించిన విధంగానే జీఎల్‌పీ-1 ఔషధాలను వాడాలని, లేదంటే ప్రమాదాలను కొని తెచ్చుకున్నట్లు అవుతుందని హెచ్చరిస్తున్నారు.

# ఐరన్ లోపంతో థైరాయిడ్‌పై ప్రభావమా ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు



శరీరంలో థైరాయిడ్ ఆరోగ్యం, ఐరన్ స్థాయిలు అనేక రోజువారీ శారీరక విధులతో సన్నిహితంగా సంబంధం కలిగి ఉంటాయి. వీటిలో ఏదైనా అసమతుల్యంగా ఉన్నప్పుడు అలసట, జుట్టు రాలడం, చలి ఎక్కువగా అనిపించడం, నిద్ర సరిగా లేకపోవడం, మెదడు మందగించినట్లుగా అనిపించడం లేదా బరువులో మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే ఈ లక్షణాల్లో కొన్ని ఒకదానితో ఒకటి పోలి ఉండటం వల్ల ఒక్క పరీక్ష ఫలితాన్ని మాత్రమే చూసి అసలు సమస్యను గుర్తించకుండా ఉండే అవకాశం ఉంటుంది. పోషకాహార నిపుణులు తెలిపిన ప్రకారం.. థైరాయిడ్ పరీక్షల్లో వచ్చే సంఖ్యలను మాత్రమే పరిశీలించడం కంటే, పూర్తి ఐరన్ ప్యానెల్‌తోపాటు థైరాయిడ్ సూచికలను పరిశీలించడానికే ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. థైరాయిడ్ హార్మోన్ల తయారీలో కీలకమైన ఓ ఎంజైమ్‌కు ఐరన్ అవసరమని వివరించారు. అందువల్ల శరీరంలో ఐరన్ నిల్వలు తగ్గినప్పుడు థైరాయిడ్ పనితీరుపైనా ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా శరీరంలో నిల్వగా ఉన్న ఐరన్‌కు సూచికగా ఉండే ఫెరిటిన్ స్థాయిని ప్రస్తావించారు.

**ఎలాంటి ప్రభావం ఉంటుంది..**

ఫెరిటిన్ తగ్గినప్పుడు టీఎస్‌హెచ్ పెరుగుతుంది. థైరాయిడ్ పనితీరుకు జీర్ణాశయంలోని ఆమ్లం, ఐరన్ శోషణతోనూ సంబంధం ఉంటుంది. అలాగే ఐరన్ స్థాయిలు తక్కువగా ఉండటం వల్ల అధికంగా రుతుస్రావం జరిగే అవకాశం ఉంటుంది. దాంతో శరీరం నుంచి మరింత ఐరన్ కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఫెరిటిన్ స్థాయిలు తగ్గడం, థైరాయిడ్ పనితీరు మందగించడం, టీఎస్‌హెచ్ పెరగడం, కడుపులో ఆమ్లం తగ్గడం, అధికంగా రుతుస్రావం కావడం, తద్వారా ఫెరిటిన్ మరింత తగ్గడం వంటి పరిణామాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. ఒక్క రక్త పరీక్షలోని ఒక సంఖ్యను మాత్రమే పరిశీలించడం ద్వారా పూర్తి ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకోవడం ఎల్లప్పుడూ సాధ్యం కాదు. ఫెరిటిన్‌కు 70 నుంచి 100 నానోగ్రాములు ప్రతి మిల్లీలీటర్‌కు, సీరమ్ ఐరన్‌కు 85 నుంచి 130 మైక్రోగ్రాములు ప్రతి డెసీలీటర్‌కు, టీఎస్‌హెచ్‌కు 0.8 నుంచి 2.3 మిల్లీ ఇంటర్నేషనల్ యూనిట్లు ప్రతి లీటర్‌కు, యాంటీ-టీపీఓకు 0 నుంచి 6.8 ఇంటర్నేషనల్ యూనిట్లు ప్రతి మిల్లీలీటర్‌కు, యాంటీ-టీజీకి 0 నుంచి 1 ఇంటర్నేషనల్ యూనిట్ ప్రతి మిల్లీలీటర్‌కు మార్గదర్శక స్థాయిలుగా సూచిస్తారు.

**స్థాయిలు మారుతాయి..**

అయితే ఇవి మార్గదర్శకంగా ఉపయోగించే స్థాయిలే తప్ప, అందరికీ వర్తించే సార్వత్రిక వైద్య లక్ష్య స్థాయిలు కావు. వివిధ ప్రయోగశాలల్లో సూచించే సాధారణ స్థాయిలు మారుతాయి. అలాగే థైరాయిడ్, ఐరన్ పరీక్షల ఫలితాలను లక్షణాలు, వైద్య చరిత్ర, ఇతర పరీక్షల ఫలితాలతో కలిపి వైద్య నిపుణులు అర్థం చేసుకోవాల్సి ఉంటుంది.

కాబట్టి ఏదైనా పరీక్షలో స్థాయి తక్కువగా లేదా ఎక్కు వగా ఉందని మాత్రమే ఆధారంగా చేసుకుని స్వయంగా చికిత్స ప్రారంభించడం కాకుండా వైద్య నిపుణుల సలహా తీసుకోవడం ముఖ్యం.

# జీలకర్ర, వాము, సోంపు మిశ్రమం నీళ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయా నిపుణులు ఏమంటున్నారు



భారతీయ ఇళ్లలో చాలాకాలంగా ఉపయోగిస్తున్న జీలకర్ర, వాము, సోంపు కలిపిన నీటిని జీర్ణక్రియను మెరుగుపరచేందుకు సహజ పానీయంగా చాలామంది తీసుకుంటారు. ముఖ్యంగా ఉదయం ఖాళీ కడుపుతో దీనిని తాగడం వల్ల జీర్ణవ్యవస్థకు మేలు జరుగుతుందని నమ్మకం ఉంది. అయితే ఈ పానీయాన్ని ఎక్కువ మోతాదులో తీసుకోవడం లేదా కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు ఉపయోగించడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున మోతాదు, సమయం, వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవడం అవసరం. జీలకర్ర, వాము, సోంపులో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు జీర్ణవ్యవస్థకు మద్దతు ఇస్తాయని వివిధ పరిశోధనలు సూచిస్తున్నాయి. ఈ మూడింటినీ కలిపి తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం, జీర్ణక్రియకు సంబంధించిన సాధారణ అసౌకర్యం తగ్గడంలో సహాయపడతాయి. ఈ పానీయం బరువు నియంత్రణకు కూడా కొంత మద్దతు ఇస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. జీలకర్రలోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. వాము నీటిని నిర్దిష్ట మోతాదులో కొన్ని వారాల పాటు తీసుకున్నప్పుడు జీవనశైలికి సంబంధించిన కొన్ని దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాద కారకాలు తగ్గినట్లు కొన్ని పరిశోధనలు సూచించాయి. అలాగే సోంపు గింజలను భోజనం తర్వాత తీసుకున్నప్పుడు శరీరంలో కొవ్వు నిల్వను తగ్గించడంలో సహాయపడతాయని కొన్ని పరిశోధనలు పేర్కొన్నాయి.

**షుగర్ లెవల్స్ తగ్గేందుకు..**

రక్తంలో చక్కెర నియంత్రణ విషయంలోనూ జీలకర్రపై కొన్ని పరిశోధనలు సానుకూల ఫలితాలను సూచిస్తున్నాయి. అయితే మధుమేహం ఉన్నవారు ఈ సహజ పానీయాన్ని మందులకు ప్రత్యామ్నాయంగా భావించకూడదు. ఇప్పటికే డయాబెటిస్ లేదా ఇన్సులిన్ రెసిస్టెన్స్ ఉన్నవారు ఇలాంటి పానీయాలను క్రమం తప్పకుండా తీసుకునే ముందు వైద్య నిపుణుడిని సంప్రదించడం అవసరం. జీలకర్ర, వాము, సోంపు నీటిని తయారు చేయడం సులభం. సాధారణంగా ఒక టీస్పూన్ జీలకర్ర, ఒక టీస్పూన్ వాము, ఒక టీస్పూన్ సోంపును రెండు కప్పుల నీటిలో వేసుకోవచ్చు. వీటిని రాత్రంతా నానబెట్టి ఉదయం వడకట్టి తాగవచ్చు లేదా నీటిని మరిగించి తీసుకోవచ్చు. అయితే వ్యక్తుల శరీర తత్వాన్ని బట్టి సరైన మోతాదులో తీసుకోవడం అవసరం. అలాగే ఈ పానీయం అందరికీ ఒకే విధంగా సరిపోదు. గర్భిణీలు, యాసిడ్ రిఫ్లక్స్ ఉన్నవారు, రక్తంలో చక్కెరను తగ్గించే మందులు వాడుతున్నవారు, మసాలా పదార్థాల వల్ల అలర్జీ ఉన్నవారు ప్రత్యేకంగా జాగ్రత్తగా ఉండాలి. వీరికి ఈ పదార్థాలు కొన్ని సందర్భాల్లో జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపిస్తాయి.

**అందరికీ ఒకే మోతాదు సరిపోదు..**

పరిశోధనల్లో ఒక్కో విత్తనం రోజుకు సుమారు 1 నుంచి 5 గ్రాముల మోతాదులో ఉపయోగించిన సందర్భాలు ఉన్నప్పటికీ, ప్రతి ఒక్కరికీ ఒకే మోతాదు సరిపోతుందని చెప్పలేమని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువగా తీసుకోవడం వల్ల ప్రయోజనాలు మరింత పెరుగుతాయని భావించకూడదు. శరీరంలో ఏవైనా అసౌకర్య లక్షణాలు కనిపిస్తే తీసుకునే మోతాదును తగ్గించడం లేదా నిలిపివేసి నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. జీలకర్ర, వాము, సోంపు నీటిని ఆరోగ్యకరమైన అల్పాహారంతో కలిపి తీసుకోవడం, రోజంతా తగినంత నీరు తాగడం, ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా శారీరకంగా చురుకుగా ఉండడం వంటి అలవాట్లు పాటిస్తే మొత్తం ఆరోగ్యానికి మరింత మద్దతు లభిస్తుంది. అయితే ఈ పానీయాన్ని ఏదైనా వ్యాధికి అద్భుతమైన పరిష్కారంగా భావించకూడదు. ముఖ్యంగా జీర్ణక్రియ లేదా రక్తంలో చక్కెర సమస్యలను కేవలం జీలకర్ర, వాము, సోంపు నీటితో నియంత్రించవచ్చని భావించడం సరైంది కాదు. సరైన ఆహారం, వ్యాయామం, తగిన నిద్ర, అవసరమైన వైద్య పరీక్షలు, వైద్యుల సూచనలతోపాటు దీనిని ఒక సాధారణ ఆరోగ్య పానీయంగా మాత్రమే చూడటం మంచిది.

# జనరల్ న్యూస్

# ఉచిత పథకాల వల్ల ప్రభుత్వ ఖజానాకు ఆర్థికంగా ప్రమాద ఘంటికలు

**హైదరాబాద్, ఆగస్టు 21:** ఉచిత పథకాల వల్ల ప్రభుత్వ ఖజానాకు ఆర్థికం గా ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని హై కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. పింఛన్లు, ఇత ర బెనిఫిట్లు ఇవ్వడం లేదంటూ పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు కోర్టులను ఆశ్ర యిస్తున్నారని న్యాయస్థానం పేర్కొంది. ప్రభుత్వ ఆర్థిక విధానాల్లో కోర్టులు జోక్యం చేసుకో లేనప్పటికీ పన్నుల చెల్లింపు వల్ల వచ్చే ఆదా యాన్ని ఉచితాలకు ఉపయోగించడం సరికాదని ధర్మాసనం ప్రభుత్వానికి స్పష్టం చేసింది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చట్టబద్ధతను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన పిటిషన్?పై హైకోర్టు గురువారం మరోసారి విచారణ చేపట్టింది. బాల్య వివాహాల ను నిర్మూలించడానికే : భూసేకరణలో భాగంగా భూమి కోల్పోయిన బాధితులకు అందించే పరిహారానికి సంబంధించిన వివరాలను దాఖలు చేయాలంటూ హైకోర్టు బుధవారం జరిపిన విచారణ సందర్భంగా అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్?ఖాన్?ను ఆదేశించి ంది. వివరాలు సమర్పించడానికి సమయం కావాలని నాటి విచారణ సందర్భ ంగా ఏఏజీ ధర్మాసనాన్ని కోరారు. బాల్య వివా హాలను నిర్మూలించడానికే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమల్లోకి తీసుకొచ్చామని,




బడ్జెట్?లో ఈ పథకాలకు ప్రత్యేకంగా కేటాయింపులు ఉన్నాయని ఏజీ వాదించారు. సమగ్ర కౌంటర్ దాఖలు చేయండి : ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్?లో సమగ్ర వివరాలు లేవంటూ హైకోర్టు తప్పు పట్టింది. ఆర్టికల్ 162ను అఫిడవిట్?లో ఎందుకు ప్రస్తావించాల్సి వచ్చిందని ఏఏజీని హైకోర్టు ప్రశ్నించింది. సంబంధం లేని ఆర్టికల్?ను ప్రస్తావిస్తూ అఫిడవిట్?ను దాఖలు చేయడం తప్పు కాదా? అని ప్రశ్నించింది. పొరపాటున అలా జరిగిందని ఏఏజీ ఒప్పుకోవడంతో దాన్ని సరిదిద్ది సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని అప్పుడే తదుపరి వాదనలు వింటామని న్యాయస్థానం స్పష్టం చేసింది. నిధుల కొరత ప్రస్తావన : అప్పులు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందా అని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. చెల్లింపులకు నిధుల కొరత ఉందని కోర్టుకు హాజరైన అధికారులు పేర్కొన్న విషయాన్ని కోర్టు గుర్తు చేసింది. ఆర్టీసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను లాభదాయక ంగా మార్చి, ఆ లాభాలను సంక్షేమ పథకాలకు వినియోగించవచ్చని కోర్టు సూచించింది. తాము ఏ రాజకీయ పార్టీని లేదా విధానాన్ని విమర్శించడం లేదని, కేవలం 2014 నుంచి కల్యాణలక్ష్మి పథకంపై జరిగిన వ్యయం వివరాలను మాత్రమే కోరుతున్నామని హైకోర్టు స్పష్టం చేసింది. స్టే ఉత్తర్వును ఎత్తివేయాలని అదనపు అడ్వకేట్ జనరల్ కోరగా, పూర్తి వాదనలు విన్న తర్వాతే నిర్ణయం తీసుకుంటామని పేర్కొంటూ హైకోర్టు విచారణను సోమవారానికి వాయిదా వేసింది. పిటిషన్ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించడం : కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి 2014 నుంచి జారీ చేసిన 8 ప్రభుత్వ ఉత్తర్వులను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్? గోపాల్ వ్యక్తిగత హోదాలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ ఈ అంశంపై విచారణ చేపట్టారు. ప్రభుత్వం తరపున వాదిస్తూ అదనపు అడ్వకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్?ఖాన్ ఈ పిటిషన్ విచారణార్హం కాదని వాదించారు. ప్రభుత్వం ఏదైనా తప్పు చేస్తే పిటిషన్ల ద్వారా సవాలు చేయొచ్చని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాల్లో కూడా కల్యాణ లక్ష్మి వంటి పథకాలు అమలులో ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. బడ్జెట్?ను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి : ఏఏజీ వాదనల సమయంలో జోక్యం చేసుకున్న న్యాయమూర్తి ఈ పథకాల అమలుకు ఉన్న చట్టపరమైన ప్రాతిపదికపై వివరణ కోరారు. కేవలం ప్రభుత్వ ఉత్తర్వులు, ఆర్థిక శాఖ ఆమోదాలు సరిపోతాయా అని ప్రశ్నించారు. దీనికి స్పందిస్తూ ఈ పథకానికి బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయని, శాసనసభ ఈ కేటాయింపులను ఆమోదిస్తుందన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఏఏజీ నొక్కి చెప్పారు. పిటిషనర్ తరఫున వాదనలు వినిపిస్తూ చట్టపరమైన అనుమతి లేకుండా కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులను వినియోగించకూడదని వాదించారు. తన వాదనలను కొనసాగిస్తూ, ఇప్పటికే కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశామని పిటిషనర్ లేవనెత్తిన నిర్దిష్ట అంశాలను ప్రస్తావిస్తూ సమగ్రమైన కౌంటర్ అఫిడవిట్‌ను సమర్పిస్తామని ఏఏజీ హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్‌లో సవతుల పోరు.. బీఆర్ఎస్ మళ్లీ పుంజుకుంటోంది: సీపీఐ నారాయణ



**హైదరాబాద్, ఆగస్టు 21:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలు తీవ్రమవుతున్నాయని, నాయకుల మధ్య సవతుల పోరు నడుస్తోందని సీపీఐ సీనియర్ నేత నారాయణ సంచ లన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతల అంత ర్గత విభేదాల కారణం వల్ల రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ పుంజుకుంటోందని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడా తప్పులు చేయకుండా నిక్కచ్చిగా వ్యవహ రించినప్పుడే మంత్రులు, కిందిస్థాయి అధికారులలో భయం ఉంటుందని నారాయణ పేర్కొన్నారు. సీఎం ఇప్పటికైనా రాజకీయాలను పక్కనపెట్టి పూర్తిస్థాయిలో పాలనపైనే దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో నిషేధిత 22ఏ భూము ల నిబంధనలను కొందరు అధికారులు, నాయ కులు దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఒకవైపు పాలిటెక్నిక్ విద్యార్థులు నిరసనలు, ఆందోళనలు చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం శోచనీయమన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వంలో తమ సీపీఐ పార్టీ భాగస్వామి కాదని, గడిచిన శాసనసభ ఎన్నికల్లో కేవలం సీట్ల సర్దుబాటు మాత్రమే చేసుకున్నామని గుర్తుచేశారు. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా తాము ఇస్తున్న సూచనలను కాంగ్రెస్ ప్రభుత్వం లేదని చేశారు. ప్రభుత్వ తీరుతో ప్రజల్లో కాంగ్రెస్ పాలన పట్ల అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతోందని హెచ్చరించారు.

## హైకోర్టులో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ.. సెప్టెంబర్ 16న తీర్పు




**హైదరాబాద్, ఆగస్టు 21:** తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఎమ్మె ల్యేల అనర్హతపై హైకోర్టులో ఇరుపక్షాల వాద నలు ముగిశాయి. దీంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడిం చనున్నట్లు న్యాయస్థానం తెలిపి ంది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ తరఫు న్యాయవాదులు హైకోర్టులో వాదనలు వినిపిం చారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఆయా ఎమ్మె ల్యేలు ప్రచారం చేసిన వీడియోలను న్యాయ స్థానానికి సమర్పించారు. అభివృద్ధి కోసం మాత్రమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని ఫిరాయిం పు ఎమ్మెల్యేలు అంటున్నారని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు కోర్టుకు తెలియజేశారు. ఏఐసీసీ అధికా రిక కార్యక్రమాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేలు పాల్గొన్నారని, వీరి వీడియోలు ఆదీచీ ఆంధ్రజ్యోతిలో ప్రసారం అయ్యాయని తెలిపా రు.చెబుతున్నారని, జాతీయ జెండాలో అశోక చక్రం ఉంటుందని గండ్ర మోహన్ రావు.. కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే దానం నాగేందర్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికై, ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతూనే కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేశారని కోర్టుకు వివరించారు. పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు. ప్రధాన పత్రికలు, టీవీ ఛానళ్లలో ప్రసారమైన వార్తా కథనాలు, వీడియోలను బీఆర్ఎస్ తరఫు న్యాయవాది గండ్ర మోహన్ రావు న్యాయస్థానం ముందు ఉంచారు. ఇరు పక్షాల వాదనలు పూర్తవడంతో సెప్టెంబర్ 16న తీర్పును వెల్లడించనున్నట్లు హైకోర్టు పేర్కొంది.

# బహిష్కరించక ముందే వెళ్లిపోండి.. కొండా సురేఖపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం

**హైదరాబాద్, ఆగస్టు 21:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సుస్మిత వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని, అది పూర్తిగా ఆమె సొంత అభిప్రాయమంటూ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు బాలు నాయక్, నాయిని రాజేందర్ రెడ్డి స్పందిస్తూ.. కొండా సురేఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని అన్నారు.సుస్మిత వ్యాఖ్యలపై సురేఖ స్పందించాలి: బీర్ల ఐలయ్యప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మామూలే అని.. సొంత పార్టీ వాళ్లు విమర్శలు చేస్తే ఎలా అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎత్తిన జెండాను దించకుండా పార్టీని అధికారంలోకి తెచ్చింది రేవంత్ అని.. ఆయనపైన విమర్శలు చేయడమేంటని ప్రశ్నించారు. సుస్మిత వ్యాఖ్యలపై కొండా సురేఖ స్పందించాలని డిమాండ్ చేశారు. కష్టపడుతున్న సీఎంపై బండలేస్తారా అంటూ మండిపడ్డారు. సొంత పార్టీ నేతలే సీఎంపై విమర్శలు చేయడం బాధాకరమని ఐలయ్య అన్నారు.సీఎంపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం: వేముల వీరేశంకుమార్తె సుస్మిత వ్యాఖ్యలతో సురేఖకు సంబంధం లేకపోతే ఖండించాలని ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు. కొండా సురేఖ భాష పార్టీని ఇబ్బంది పెడుతోందని.. సమంత విషయంలో కూడా ఇలాగే మాట్లాడారని మండిపడ్డారు. 'మీ తప్పుడు భాషకు సీఎం మూల్యం చెలించాలా? మీ ఎంటర్టైన్మెంట్ కోసం పార్టీ బలి కావాలా? అధికారంలోకి



రావడానికి రేవంత్ చెమట చుక్కలు త్యాగం చేశారు. ముఖ్యమంత్రిని వీక్ చేయాలనే కుట్ర చేస్తున్నారు. పార్టీలో జరుగుతున్న వ్యవహారంపై స్పందిస్తున్నాం. సీఎంపై ఎవరు తప్పుగా మాట్లాడినా చర్యలు తీసుకోవాలి. సీఎం నిర్ణయాలను తప్పు పట్టడం దుర్మార్గం. ఆయన నిర్ణయాలు తప్పు పట్టేవాళ్లు పార్టీలో ఉండాల్సిన అవసరం లేదు. సొంత పార్టీ నేతలు ప్రతిపక్షాలకు గొంతు ఇస్తున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారిన వారిని పక్కన పెట్టాలి. పార్టీ వేదికలపై మాట్లాడాల్సిన విషయాలను బహిరంగంగా మాట్లాడతారా? మైక్ దొరికితే ఊగిపోతారా? సీఎంపై అసత్య ఆరోపణలు చేసినా, ఏకవచనంతో మాట్లాడితే ఊరుకోం' అని హెచ్చరించారు.సీఎం రేవంత్‌ను బలహీనపర్చాలని చూస్తున్నారు: బాలు నాయక్పార్టీకి వ్యతిరేకంగా రాజ్‌గోపాల్ రెడ్డి మాట్లాడినా, బాలు నాయక్ మాట్లాడినా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. షోకాజ్ నోటీసులు ఇచ్చి అయిపోయిందని అనుకోవద్దని.. కులం, హోదాలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల కుట్రను సొంత పార్టీ వాళ్లు అమలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌ను బలహీన పర్చాలని చూస్తున్నారని, పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి కారణం రేవంత్ అని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని బాలు నాయక్ ధీమా వ్యక్తం చేశారు.ఒక్క ఎమ్మెల్యేతోనైనా సరిగా ఉన్నారా: నాయిని రాజేందర్కొండా సురేఖపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏ పార్టీలోకి వెళ్తే ఆ పార్టీని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఒక్క ఎమ్మెల్యేతోనైనా సరిగా ఉన్నారా అని ప్రశ్నించారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని వదిలి పోయారని.. వెళ్లేప్పుడు బీఫారంలు తీసుకొని వెళ్లిపోయారని విమర్శించారు. నిరాధార ఆరోపణలు చేసి ప్రతిపక్షాలకు ఆయుధం ఇస్తున్నారన్నారు. ప్రభుత్వంలో ఉంటూ వ్యతిరేకంగా మాట్లాడడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షలాది మంది త్యాగాన్ని వృధా చేస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు. తప్పు చేసిన వారిపై నిర్ణయాలు కఠినంగా తీసుకోవాలన్నారు. కులాన్ని అడ్డుపెట్టుకొని ఏమైనా చేస్తామంటే కుదరదన్నారు. డూప్లికేట్ మనుషులు.. ఒరిజినల్ కాంగ్రెస్ అని మాట్లాడుతున్నారని, ఏమైనా ఉంటే అధిష్ఠానం దగ్గర తీర్చుకోవాలని సూచించారు. పార్లమెంట్‌లో సురేఖ నియోజకవర్గంలో మెజారిటీ తగ్గిందన్నారు. పార్టీ నుంచి బహిష్కరించే ముందే వెళ్లిపోవాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి హితవు పలికారు.

# పోలీస్ శాఖలో కొలువుల జాతర

బెల్లంపల్లి(మంచిర్యాల): పోలీసు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ప్రభు త్వం తీపి కబురు చెప్పింది. ఇటీవల నోటి ఫికేషన్ విడుదల చేయగా తాజాగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియ మొదలైంది. ప్రభుత్వం వేల సంఖ్యలో ఖాళీలకు నోటిఫికేషన్ ఇవ్వడంతో నిరుద్యోగుల్లో కొత్త ఆశలు చిగురించాయి. పలువురు కోచింగ్ సెంటర్‌లకు వెళ్తుండడంతో సందడి మొదలైంది.కమిషనరేట్ పరిధిలో వందల పోస్టులు ఖాళీలు...కమిషనరేట్ పరిధి లో వందల సంఖ్యలో పోలీసు కొ లువులు ఖాళీ ఉన్నాయి. జిల్లాలో ప్రతి సంవత్సరం పో లీసు ఉద్యోగాల కోసం పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పోటీ పడుతుంటారు. స్థానికత(లోకల్ కేడర్) ప్రకారం ఖాళీల వివరాలను సంబంధిత శాఖలు పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డుకు ఇప్పటికే పంపి ంచినట్లు అధికారులు ప్రకటిం చారు దీంతో




స్థానిక కేడర్ ఆధారంగా పోస్టుల పంపిణీ జరుగనున్న నేపథ్యంలో జిల్లాకు కూడ గణనీయమైన పోస్టులు వచ్చే అవకాశం ఉందని నిరుద్యోగులు భావిస్తు న్నారు. జిల్లాలో ప్రతి నియామకంలో పోలీసు ఉద్యోగాలకు వేలాది మంది పోటీ పడుతుంటారు.రామగుండం కమిషనరేట్ పరిధిలో మొత్తం 1875 మంది పోలీసులకు గాను 1334 మంది విధులు నిర్వహి స్తున్నారు. 541 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో సివిల్ కానిస్టేబుల్స్‌కు సంబంధించి 1325 పోస్టులకు గా ను 819 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. 506 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే ఏఆర్ కానిస్టే బుళ్లు 563కు గాను 485 మంది విధులు నిర్వహిస్తు న్నా రు. 78 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.పరుగుపందెం, పరీక్షలో నెగ్గితేనే...పోలీసు ఉద్యోగం సాధించాలంటే పరుగుపందెంతో పాటు పరీక్షలో సైతం ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. పురుషులైతే రన్నింగ్ 1600మీటర్లు(7.15నిమిషాల్లోపు), లాంగ్‌జంప్ నాలుగుమీటర్లు, షాట్‌పుట్ 6మీటర్లు, మ హిళలు పరుగుపందెంలో 800 మీటర్లు (5.20నిమి షాలు), లాంగ్‌జంప్ 2.5మీటర్లు, షాట్‌పుట్ 4 మీటర్ల విభాగాల్లో అర్హత సాధించాలి.శ్రీనివాస్, సోమగూడెంపోలీసు ఉద్యోగ సాధనే లక్ష్యంగా ముందుకు వెళ్తాను. దేహదారుఢ్యం కోసం జిమ్‌కు వెళ్తున్నాను. అలాగే రన్నింగ్, ఇతరత్ర కోసం ప్రతి రోజు మైదానంలో ప్రాక్టీస్ చేస్తున్నా. ఎలాగైన మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించి కల నెరవేరు ్చకుంటాను.పోలీసు కావాలన్నదే కల .వెంకటేశ్, చర్లపల్లిచిన్నప్పటి నుంచి పోలీసు కొలువు సాధించాల నేది ఆశగా పెట్టుకున్నాను. గతసారి నోటిఫికేషన్ విడుద లైన సమయంలో చాలా కష్టపడ్డాను. కొద్ది మార్కుల తేడాతో ఉద్యోగం సాధించలేకపోయాను. ఈసారి ఎలా గైన కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి కల నెరవేర్చు కోవడంతో పాటు కుటుంబానికి అండగా ఉంటాను.ఆత్మవిశ్వాసంతో శ్రమించా పట్టుదల, ఆత్మవిశ్వాసం మెండుగా ఉం టే ఉద్యోగం సాధించవచ్చు. ప్రతీరోజు మైదానంలో తప్పని సరిగా కసరత్తులు చేయాలి.

## శక్తి వద్దు.. పాలిటెక్నిక్ ముద్దు

**సిరిసిల్ల:** GO 97 రద్దు కోరుతూ బీఆర్ఎస్వీ నాయకులు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రాజరాజేశ్వర స్వామి పాలిటెక్నిక్ కళా శాల ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టా రు. ఈ సందర్భంగా వారిపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. శాంతియుతంగా నిరసన చేపడుతున్న నాయకులపై పోలీసుల అత్యుత్సాహం తగదని ఆ సంఘం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు. GO 97ను రద్దు చేయాలని ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరసన వ్యక్తం



చేస్తున్న తమపై లాఠీచార్జ్ చేసిన పోలీసుల తీరును ఖండిస్తున్నామని పేర్కొన్నారు.విద్యార్థుల డిమాండ్లపై చర్చించకుండా ప్రభుత్వం పోలీసులతో అణచివేయడం సరైన విధానం కాదని ఆయన అన్నారు. విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం, వారిపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. శక్తి వద్దు.. పాలిటెక్నిక్ ముద్దు అనే నినాదంతో విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటం కొనసాగుతుందని వెల్లడించారు. ప్రభుత్వం వెంటనే GO 97ను రద్దు చేసి, పాలిటెక్నిక్ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## రాజకీయ కక్ష సాధింపులు ఇక చెల్లవు?

**ఖమ్మం రూరల్ :** ఇది పాత కాలపు ప్రాచీన యుగం కాదని, జెన్ జీల ఆధునిక యుగమని ఈ యుగంలో రాజకీయ కక్ష సాధింపులకు తావు లేదని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్‌తో కలిసి ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లో విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా గూడూరు పాడులో పర్యటించిన కందాల ఇటీవల రాజకీయ కక్షల నేపథ్యంలో కొందరు వ్యక్తుల దాడిలో గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్త మారుతి రామారావు, మరో బాధితుడు బట్టు రామారావును పరామర్శించారు. ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ అకారణంగా పార్టీ కార్యకర్తలపై దాడి చేస్తే సహించేది లేదన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన రీతిలో గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.మంచితనంతో ప్రజల మనసులు, మన్ననలు పొందాలని భయభ్రాంతులను చేసి రాజకీయం చేస్తామనుకోవడం సరికాదన్నారు. అనంతరం మంగళ గూడెం లో జరిగిన పలు ఆలయాల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా తీర్థాల, సత్యనారాయణపురం, నాయుడుపేట, పొన్నెకల్ గ్రామాలలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు.

# కుభీర్‌లో బీఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ.

**కుభీర్ :** పేదింటి ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక ంగా అండగా నిలుస్తున్న కల్యాణలక్ష్మి షాదీము బారక్ పథకాలను యథావిధిగా కొనసాగిం చాలని బీఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ సమ న్వయ సమితి సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రెవార్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యాంసు ందర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షుడు ఎన్నిల అనిల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన వీధుల గుండా ర్యాలీ




నిర్వహించి తహసీల్ కార్యాలయం వద్ద బైటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకు ముందు అన్నబావు సాటే, చత్రపతి శివాజీ, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. శ్రీ విఠలే శ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని, బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈపాటికి ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రీమియం చెల్లించకపోవడంతో రైతు బీమా పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఆందోళనలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్, వైస్ ఎంపీపీ మొహియోద్దిన్, సుంకేటపోశెట్టి, ఎన్నిల అనిల్, గంధం పోశెట్టి, బాబు, దొంతుల దేవి దాస్, జి కాశీనాథ్, దేవన్న, చిన్న పార్డి దత్తు, ఏఖినోద్దీన్, గడపాలే దత్తాత్రి, జీవన్, వర్ని రమేష్, చోండి పోతన్న, మాదన్న, నాయకులు పాల్గొన్నారు.

## తుళ్లూరులో శివాలయ శంకుస్థాపన మహోత్సవం.. మంత్రి నారాయణ ప్రత్యేక పూజలు



**అమరావతి, ఆగస్టు 21:** ఏపీ రాజధాని అమరావతిలోని తుళ్లూరులో శివాలయం శంకు స్థాపన(పునః) మహోత్సవాని కి మంత్రి నారా యణ హాజరయ్యారు. ప్రభుత్వ సహకారంతో వందల ఏళ్లనాటి ఆలయాన్ని గ్రామస్థులు తిరిగి నిర్మిస్తున్నారు. శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి, శ్రీ బాల కోటేశ్వర స్వామివార్ల ఆలయ నిర్మాణానికి మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భం గా నారాయణ మాట్లాడుతూ.. తుళ్లూరు శివా లయానికి ఎంతో ప్రాశస్త్యం ఉందన్నారు. రాజ ధాని ల్యాండ్ పూలింగ్‌లో తుళ్లూరు రైతులు ఎంతగానో సహ కరించారని తెలిపారు. రాజధాని రైతుల కుటుం బంలో తానూ ఒకడిగా ఉండి పూలింగ్ చేశాన ని చెప్పుకొ చ్చారు.రైతుల త్యాగాలతో తిరిగి అమ రావతి రాజధాని అయిందని మంత్రి అన్నారు. ఇదే ఆలయం నుంచి రైతులు న్యాయస్థానం టు దేవస్థానం పాదయాత్ర ప్రారంభించి విజయం సాధించారని చెప్పుకొచ్చారు. నాటి ప్రభుత్వంలో రైతులు, మహిళలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. అమరావతిలో రైతుల రిటర్నబుల్ ఫ్లాట్‌లలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతు న్నాయన్నారు. ప్రతి నెలా ప్రాజెక్టుల వారీగా భవనాలను పూర్తి చేసి ప్రభుత్వానికి అంద జేస్తామని తెలిపారు. ప్రాజెక్టుల వారీగా రాజ ధానిలో ల్యాండ్ పూలింగ్ జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం స్పోర్ట్స్ సిటీ, రైల్వే వే ట్రాక్, ఇన్నర్ రింగ్ రోడ్‌పై దృష్టి సారించినట్లు తెలి పారు.15 రోజుల్లో సీడ్ యాక్సెస్ రోడ్డును నేష నల్ హైవే కి కలిపే మూడో విడత నిర్మాణ పనులు(ఎలివేటెడ్ కారిడార్) ప్రారంభిస్తామన్నా రు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మహిళలం ద రికీమంత్రినారాయణ శుభాకాంక్షలు తెలిపారు.

# వివేకా హత్య కేసులో రంగంలోకి ఈడీ – ఎంపీ అవినాశ్ రెడ్డి నివాసాల్లో తనిఖీలు


**అమరావతి, ఆగస్టు 21:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. మనీలాం డరింగ్, నగదు లావాదేవీల కోణంలో శుక్రవా రం ఉదయం నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని మొత్తం ఆరు ప్రాంతాల్లో ఈడీ అధికారులు ఏకకాలంలో ముమ్మర సోదాలు నిర్వహిస్తున్నా రు. వైఎస్సార్సీపీ కడప ఎంపీ వైఎస్ అవినాశ్? రెడ్డి ఇళ్లతో పాటు కేసులోని ఇతర నిందితుల నివాసాల్లో ఈ తనిఖీలు కొనసాగుతుండటం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది.మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్య ఉదంతంలో ఆర్థిక లావాదేవీలపై దృష్టి సారించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శుక్రవారం ఉదయం నుంచే దూకుడు పెంచింది. కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) దాఖలు చేసిన చార్జ్‌షీట్లు, సేకరించిన సాక్ష్యాల ఆధారంగా ఈడీ అధికారులు మనీలాండరింగ్ కేసు నమోదు చేసి ఈ సోదాలకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్‌తో పాటు కడప జిల్లాలోని పులివెందుల, తొండూరు పరిసర ప్రాంతాల్లోని ఆరు కీలక స్థావరాలపై ఈడీ జోనల్ బృందాలు




దాడులు జరిపాయి.రూ. 4 కోట్ల నగదు మూలాలపై ఆరా : సీబీఐ దర్యాప్తు సమయంలో వివేకా హత్య కోసం నిందితులకు రూ. 4 కోట్ల సుపారీ మాట్లాడినట్లు, అందులో కొంత నగదు చేతులు మారినట్లు నిర్ధారణ అయింది. ఈ నేపథ్యంలో ఆ భారీ మొత్తం ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరి ఖాతాల నుంచి జమ అయ్యాయి? అనే కోణంలో ఈడీ లోతుగా విచారణ జరుపుతోంది. దీనిపై సమగ్ర సమాచారం తెలుసుకున్న తర్వాతే ఈడీ సోదాలు చేసిందని తెలుస్తుంది.కోకాపేటలో సోదాలు పులివెందులలో ఉత్కంఠ: అదేవిధంగా హైదరాబాద్‌లోని రెండు ప్రాంతాల్లో ఈడీ సోదాలు కొనసాగుతున్నాయి. కోకాపేటలోని ఓపెన్ స్పైస్‌లో కడప ఎంపీ వైఎస్ అవినాశ్? రెడ్డి నివాసంలో ఈడీ అధికారులు ఉదయం నుంచే సోదాలు జరుపుతున్నారు. డిజిటల్ ఆధారాలు, బ్యాంక్ లావాదేవీల పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. మరోవైపు కడప జిల్లా పులివెందులలోని అవినాశ్ రెడ్డి నివాసానికి అధికారులు వెళ్లేసరికి ఇల్లు తాళం వేసి ఉంది. దీంతో కాసేపు ఉత్కంఠ నెలకొంది. రంగంలోకి దిగిన అధికారులు అవినాశ్‌ల రెడ్డి చిన్నాన్న మనోహర్‌రెడ్డిని అక్కడికి పిలిపించి, తాళాలు తెరిపించి లోపలికి వెళ్లారు. ప్రస్తుతం అక్కడ తనిఖీలు కొనసాగుతున్నాయి.నిందితుల ఇళ్లలో నూ తనిఖీలు : కేసలో ప్రధాన నిందితులుగా ఉన్న సునీల్‌యాదవ్, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి నివాసాల్లోనూ ఈడీ బృందాలు ఏకకాలంలో తనిఖీలు చేపట్టాయి. అలాగే కడప జిల్లా తొండూరు మండలం టి.తుమ్మలపల్లిలోని ఎర్ర గంగిరెడ్డి నివాసంలోనూ అధికారులు సోదాలు నిర్వహిస్తూ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. అధికారులకు భద్రత కల్పించేందుకు సీఆర్?పీఎఫ్? బలగాలను రంగంలోకి దించినట్లు సమాచారం.

# ఏపీ మున్సిపాలిటీల సమూల ప్రక్షాళన – రూ.40 వేల కోట్లతో బృహత్తర ప్రణాళిక

**అమరావతి, ఆగస్టు 21:** రాష్ట్రంలోని మున్సిపాలిటీల రూపురేఖలు సమూలంగా మార్చేందుకు ప్రభుత్వం బృహత్తర ప్రణాళికలు సిద్ధం చేసింది. స్వర్ణాంధ్ర-2047 కు అనుగుణంగా 123 పట్టణ స్థానిక సంస్థల్లో ఏకంగా రూ.40,743 కోట్ల అంచనాతో భారీ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, సెంట్రల్ మీడియన్లు, వీధిదీపాల ఏర్పాటు కోసం రూ.7,469.46 కోట్లకు పరిపాలనా అనుమతు ం మంజూరు చేస్తూ పురపాలక శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో ముందుకెళ్తోంది. మంజూరైన రూ.7,469.46 కోట్లలో రూ.5,500 కోట్లు మూలధన పనులకు, మిగతా రూ.1,969.46 కోట్లు పదేళ్ల వడ్డీ చెల్లింపుల కోసం కేటాయించారు. ఈ



నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 4,388 కి.మీ మేర రోడ్ల నిర్మాణం, 541 పార్కులు, 1,186 కి.మీ సెంట్రల్ మీడియన్లు, 20,340 వీధి దీపాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రాజెక్టు వ్యయంలో 40 శాతం అంటే రూ.2,200 కోట్లు, ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్/బీపీఎస్ నిధుల ద్వారా ముందుగా చెల్లిస్తుంది.పదేళ్ల పాటు నిర్వహణ : మిగతా 60 శాతం అంటే రూ.3,300 కోట్లు గుత్తేదారు సంస్థ భరిస్తుంది. పనులు పూర్తయిన తర్వాత పదేళ్ల పాటు నిర్వహణ బాధ్యత కూడా ఆ సంస్థదే. ఎస్క్రో ఖాతా ద్వారా 40 త్రైమాసిక వాయిదాల్లో ప్రభుత్వం వారికి నిధులు చెల్లిస్తుంది. రాష్ట్రవ్యాప్తం గా పట్టణాల్లో మౌలిక వస తుల లేమిపై ప్రభుత్వం శాస్త్రీయంగా గ్యాప్ అసెస్‌మెంట్ నిర్వహి ంచింది.అమృత్ 2.0, ఏఐఐబీ, యూఐడీఎఫ్ పథకాల ద్వారా ఇప్పటికే రూ.15,274 కోట్ల పనులు జరుగుతున్నాయి. అభివృద్ధి పనులను విడివిడిగా కాకుండా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర పనులన్నింటినీ ఒకేసారి సమగ్రంగా చేపట్టేలా పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. జనాభా వృద్ధి, భవిష్యత్ అవసరాలకు ముందే మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్? కుమార్ వెల్లడించారు.తొలిదశలో 1,153 ఎలక్ట్రిక్ ఆటోలు : పట్టణాభివృద్ధితో పాటు పారిశుద్ధ్యం, రాజధాని నిర్మాణాలపైనా సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. చెత్త రహిత పట్టణాల కోసం 108 సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలకు ఇప్పటికే వర్క్ ఆర్డర్లు జారీ చేసింది. ఇంటింటి చెత్త సేకరణ కోసం తొలిదశలో 1,153 ఎలక్ట్రిక్ ఆటోలను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో రంగంలోకి దించుతోంది. రాజధాని అమరావతిలో మౌలిక వసతుల కోసం ఏకంగా రూ.66,802 కోట్ల పనులు మంజూరు కాగా, ఇప్పటికే రూ.43,422 కోట్ల పనులు మొదలయ్యాయి. పెండింగ్‌లో ఉన్న ఏపీ టిడ్కో ఇళ్ల నిర్మాణాలను 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది.

## అన్నవరం బస్టాండ్‌లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు



**కాకినాడ, ఆగస్టు 21:** అన్నవరం ఆర్టీసీ బస్టాండ్‌ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకంపై మహిళా ప్రయాణికుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. స్త్రీ శక్తి పథకం అమలుపై మహిళా ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలవుతోందని మహిళలు ప్రశంసలు కురిపించారు. అన్నవరం బస్టాండ్‌లో ప్రయాణికులకు అందుతున్న మౌలిక సదుపాయాలపైనా మంత్రి ఆరా తీశారు.ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సదుపాయాలు కల్పించాలని అధికారులకు మంత్రి సూచించారు. అనంతరం అన్నవరం ఆర్టీసీ క్యాంటీన్‌ను సం దర్శించారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందితో కలిసి అల్పాహారం చేశారు. ఆర్టీసీ కార్మికుల తో ంగా మాట్లాడిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## బోటు ఆచూకీ దొరికే వరకు సెర్చ్ ఆపరేషన్ ఆపేది లేదు

**అమరావతి, ఆగస్టు 21:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఓడలరేవు నుంచి 'ముత్యాలమ్మ'135) బోటులో ఆగస్టు 3న చేపల వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు సముద్రంలో గల్లంతైన సంగతి తెలిసిందే. ఒడిశాలోని పారా దీప్ తీరం వద్ద ఒక పసుపు రంగు బోటును అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై తాజా గా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. సముద్రంలో గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం నిరంతరం గాలింపు చర్యలు కొనసా గుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు. మత్స్య కారులను సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చే వరకు అన్ని మార్గాల్లోనూ



సెర్చ్ ఆపరేషన్ ఆపే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. ఈ గాలింపు చర్యల కోసం ఏకంగా 5 నౌకలు, 2 డోర్నియర్ విమానాలు, ఒక ప్రత్యేక హెలికాప్టర్‌ను రంగ ంలోకి దిమంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## దసరాలోపు ఇంద్రకీలాద్రిపై భక్తులకు మెరుగైన సేవలు


**విజయవాడ, ఆగస్టు21:** ఇంద్రకీలాద్రిపై రానున్న దసరా పండగలోపు భక్తులకు ఇంకా మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఇంద్రకీలాద్రి కొండ దిగువన రూ.52 కోట్లతో నిర్మించిన అన్నదాన నూతన భవనాలను ఆయన ప్రారం భించారు. అనంతరం మంత్రి ఆనం మాట్లా డుతూ.. ఒకేసారి 800 మంది కూర్చొని భోజ నం చేసేలా ఈ భవనాలు నిర్మించామని తెలి పారు. మెకనైజ్డ్ కిచెన్‌కు కొత్త టెక్నాలజీ విని యోగిస్తున్నామని వివరించారు.ఏడాదికి 3 కోట్ల మందికి ఏపీ దేవాలయల్లో అన్నదానం జరు గుతోందని పేర్కొన్నారు. ఇంద్రకీలాద్రికి రెండో ఘాట్ రోడ్ ఏర్పాటు చేయాలని సీఎం చంద్ర బాబు ఆదేశించారని గుర్తు చేశారు. అందుకు సంబంధించిన నివేదిక సిద్ధమవుతుందని



అన్నారు. త్వరలో టెండర్స్ పిలుస్తామని చెప్పారు. 25 అడుగుల ఆదిశంకరాచార్యులు విగ్రహాన్ని ఘాట్ రోడ్‌లో ఏర్పాటు చేయాలని కంచి పీఠం వారు కోరారని.. అందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని వెల్లడించారు. రాష్ట్రంలోని ఆలయాలకు భక్తుల సంఖ్య పెరిగిందని మంత్రి ఆనం రామనారా యణరెడ్డి చెప్పారు.దసరా పనులు ప్రారంభం.. : ఎంపీ కేశినేని చిన్నిరూ.50 కోట్ల నిధులతో కొత్త అన్నదాన భవనాలు ప్రారంభమయ్యాయని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని వెల్లడించారు. ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందన్నారు. రాబోయే రోజుల్లో ఇంద్రకీలాద్రిపై మరిన్ని అభివృద్ధి పను లు జరుగుతాయని ఆయన చెప్పుకొచ్చారు. మరికొద్ది రోజుల్లో శరన్నవరాత్రులు ప్రారంభమ వుతాయని.. ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని అందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయని ఎంపీ కేశినేని చిన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో దుర్గ గుడి ఈవో శీనా నాయక్‌తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రణయ్ తేజ్ ఘటన నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నాను

**విశాఖ:** విశాఖ చిన్నారి ప్రణయ్ తేజ్ మృతి ఘటనపై మంత్రి లోకేశ్ తీవ్ర ఆవేదన ఒక తండ్రిగా ఆ తల్లిదండ్రుల బాధను ఊహించలే కపోతున్నానని వ్యాఖ్య పాఠశాలల్లో శారీరక దండనలకు చోటులేదని స్పష్టీకరణ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు తీసు కోవాలని ఆదేశం పాఠశాల విద్యార్థి ప్రణయ్ తేజ్ మృతి ఘటనపై ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, క్రమశిక్షణ పేరుతో చిన్నారు లపై హింసకు పాల్పడటాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు."ఒక తండ్రిగా, విశాఖ చిన్నారి ప్రణయ్ తేజ్‌కు జరిగిన ఘటన గురించి నేను ఇంకా తేరుకోలేకపోతున్నాను. అతని తల్లిదండ్రులు అనుభవిస్తున్న బాధను ఊహి ంచుకోలేను. మన పాఠశాలల్లో శారీరక



దండనలకు ఏమాత్రం చోటు లేదు. క్రమశిక్షణ పేరుతో ఏ బిడ్డపైనా హింస జరగకూడదు" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.ఈ దురదృష్టకర ఘటనపై ఇప్పటికే పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ తీవ్రమైన దుఃఖ సమయంలో ప్రణయ్ కుటుం బానికి తన ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు.ఈ ఘటనకు సంబంధించి ఇండియా టుడేలో ప్రచురితమైన కథనాన్ని తన సోషల్ మీడియా ఖాతాలో పంచు కుంటూ లోకేశ్ ఈ విధంగా స్పందించారు. మంత్రి ఆదేశాలతో విద్యాశాఖ అధికారులు ఈ ఘటనపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

## సీనియర్ నటి షావుకారు జానకి కన్నుమూత

**అమరావతి, ఆగస్టు 21:** ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి (94) కన్నుమూశారు. చెన్నై లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొం దుతూ తుదిశ్వాస విడిచారు. కొంత కాలంగా జానకి శ్వాసకోశ, వృద్ధాప్య సంబంధిత సమస్య లతో బాధపడుతు న్నారు. ఈ క్రమంలో ఇటీ వల మరోసారి ఆమె తీవ్ర అస్వస్థతకు గుర య్యారు. దీంతో జానకిని ఆమె కుటుంబ సభు ్యలు చెన్నైలోని కావేరి ఆస్పత్రిలో చేర్పించారు. కొద్ది రోజులుగా ఆమె ఆరోగ్యం మరింత క్షీణి స్తూ వచ్చింది. ఈ క్రమంలో ఆస్పత్రి ఐసీయూలో చికిత్స పొం దుతున్న ఆమె శు క్రవారం మధ్యాహ్నం 1.59 గంటలకు కన్నుమూశారు. ఈ మేరకు నడి యార్ సంఘం అధ్యక్షుడు నాజర్ ఓ ప్రకటన చేశారు. జానకి మృతితో సౌత్ సినీ ఇండస్ట్రీ దిగ్భ్రాంతికి గురైంది. సినీ, రాజకీయ ప్రము ఖులు జానకి మృతిపట్ల సంతాపం తెలుపుతు న్నారు.జానకి



పార్థివదేహాన్ని సాయంత్రం 5 గంటలకు తేనాంపేటలోని సెంటాఫ్ రోడ్‌లోని నివాసంలో ఉంచనున్నట్లు నడియార్ సంఘం తెలిపింది. ఆమెకు అక్కడే తుది నివాళులు అర్పించనున్నా రు. అయితే అభిమానులు, శ్రేయోభిలాషులు, సినీ రంగానికి ప్రముఖులు అక్కడికి భారీగా చేరుకునే అవకాశం ఉంది.

# అనేక రంగాల్లో భారత్‌కు చైనాయే ప్రధాన పోటీదారు

**న్యూ ఢిల్లీ :** భారత్ పొరుగుదేశాలైన పాకిస్థాన్, చైనాల గురించి మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణె కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదం కారణంగా భారత్ దృష్టి ప్రధానంగా పాకిస్థాన్‌పైనే ఉందని అభిప్రాయపడ్డారు. అయితే దీర్ఘకాలంలో అనేక రంగాల్లో చైనా భారత్‌కు ప్రధాన పోటీదారుగా మారబోతోందని స్పష్టం చేశారు. బీజింగ్‌తో ఉన్న దీర్ఘకాలిక విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకుంటూనే, బలమైన సైనిక శక్తిని భారత్ కలిగి ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని పుణెలో రూపా పబ్లికేషన్స్ ప్రచురించిన తన కొత్త పుస్తకం 'ది క్యూరియస్ అండ్ ది క్లాసిఫైడ్ : అన్‌ఎర్తింగ్ మిలిటరీ మిత్స్ అండ్ మిస్టరీస్' ఆవిష్కరణ కార్యక్రమంలో నరవణె పాల్గొన్నారు. ఈ క్రమంలో పొరుగు దేశాల నుంచి భారత్‌కు ఎదురవుతున్న భద్రతా సవాళ్ల గురించి మాట్లాడారు.'ఆ రెండు దేశాల నుంచి భారత్‌కు ముప్పే'పాకిస్థాన్, చైనాలతో భారత్ యుద్ధాలు చేసిందని, అలాగే ఆ దేశాలతో పరిష్కారం కాని సరిహద్దు వివాదాలు ఇండియాకు ఉన్నాయని మాజీ ఆర్మీ చీఫ్ నరవణె గుర్తు చేశారు. అయితే పాక్, చైనాలు వేర్వేరు వర్గాలకు చెందినవని అన్నారు. ఆ



రెండు దేశాల విషయంలో పరిస్థితి పూర్తిగా భిన్నమైనదని అభిప్రాయపడ్డారు. చైనా, పాకిస్థాన్‌లు ఎల్లప్పుడూ మనకు ఒక ముప్పుగా, సవాల్‌గా ఉంటాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో పాక్, చైనాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని నరవణె తెలియజేశారు.''ఇండియా పాకిస్థాన్‌తో పెద్ద యుద్ధాలు చేసింది. పాక్ ఉగ్రవాదానికి నిరంతరం మద్దతు ఇస్తుండటం వల్ల ప్రస్తుతం భారత్ దృష్టి ఆ దేశంపైనే ఉంది. అదే సమయంలో చైనా దీర్ఘకాలంలో, రాబోయే సంవత్సరాల్లో భారత్‌కు ప్రధాన పోటీదారుగా నిలిచే అవకాశం ఉంది. ఈ విషయంలో భారత్‌కు స్పష్టత ఉందని నేను భావిస్తున్నాను. నేను ఉద్దేశపూర్వకంగానే చైనానుద్దేశించి 'శత్రువు' అనే పదం కాకుండా పోటీదారు అనే పదాన్ని వాడుతున్నాను. రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, సైనిక వ్యవహారాలతో సహా అనేక రంగాల్లో చైనా భారత్‌తో పోటీ పడుతుంది. అన్ని రంగా ల్లోనూ చైనా భారత్‌కు ప్రధాన పోటీదారుగా ఉంటుంది. ఎక్కడైతే పోటీ ఉంటుందో అక్కడ ఎప్పుడూ కొంతమేర ఘర్షణ కూడా ఉంటుంది. "--నరవణె, మాజీ ఆర్మీ చీఫ్'దౌత్యం, చర్చలు ద్వారా చైనాతో విభేదాలు పరిష్కరించుకోవాలి' ఘర్షణలకు బదులుగా చర్చలు, దౌత్యపరమైన విధానాల ద్వారా చైనాతో ఉన్న విభేదాలను పరిష్కరించుకోవడాని కి భారత్ లని మాజీ ఆర్మీ చీఫ్ నరవణె స్పష్టం చేశారు. ం చేయడం ఎల్లప్పుడూ చివరి ప్రాధాన్యంగా ఉండాలని అభిప్రాయ పడ్డారు. అదే సమయం లో ఎలాంటి దుస్సాహసాన్నైనా ఎదుర్కోవడానికి భారత్ విశ్వసనీయమైన సైనిక సంసిద్ధతను కొనసాగించాలని అన్నారు. భారత సాయుధ దళాలు అన్ని సమయాల్లోనూ సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, మయన్మార్‌తో సహా పొరుగు దేశాలలో స్థిరత్వాన్ని నిర్ధారించడానికి దిల్లీ కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారత్ శాంతి, అభివృద్ధికి స్థిరమైన పొరుగు ప్రాంతం ఎంతో అవసరమనే విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.పొరుగు దేశాలు స్థిరంగా ఉంటేనే మనం క్షేమం : నరవణె "పొరుగు దేశాల్లో అస్థిరత శరణార్థులు, స్మగ్లింగ్, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, అక్రమ ఆయుధాల రవాణాకు దారితీస్తుంది. భారత్ శాంతి, అభివృద్ధికి స్థిరమైన పొరుగు దేశం చాలా అవసరం. సరిహద్దుల వెంబడి అస్థిరత మాద కద్రవ్యాలు, ఇతర అక్రమ వస్తువుల రవాణాతో సహా చివరికి దేశంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అందువల్ల పొరుగు దేశాలు స్థిరంగా ఉండేందుకు మనం సాయం చేయాలి. నిజ జీవితంలోనూ, భౌగోళిక రాజకీయాల్లోనూ ఎవరి పొరుగువారిని వారు ఎంచుకోలేరు. ఉన్న పరిస్థితు ల్లో ఉత్తమంగా జీవించాలి అంతే. పొరుగు దేశం తగలబడుతుంటే భారత్ స్థిరంగా ఉండదు." అని మాజీ ఆర్మీ చీఫ్ నరవణె వ్యాఖ్యానించారు.

# డీలిమిటేషన్‌పై ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు

**న్యూ ఢిల్లీ :** మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లు విషయంలో కేంద్రం ఏం చేయనుందన్న అంశంపై ప్రస్తుతం ఉత్కంఠ నెలకొంది. ఈ వర్షాకాల సమావేశాల్లోనే బిల్లు పెడతారన్న అంచనాలు మొదట్లో వెలువడినా పేపర్ లీక్ అంశం వివాదాస్పదం కావడంతో డీలిమిటేషన్ అంశం తెరమరుగైనట్టు కనిపించింది. అయితే, డీలిమిటేషన్ కోసం కేంద్రం ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందన్న అంచనాలు ప్రస్తుతం వెలువడుతున్నాయి.నిన్న దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో అమిత్ షా నియోజకవర్గ పునర్విభజన అంశాన్ని ప్రస్తావించారు. డీలిమిటేషన్‌ను మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్న తమిళనాడు సీఎం ఈ సమావేశం తరువాత మెత్తబడినట్టు ప్రచారం మొదలైంది. సమావేశం అనంతరం విజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పార్లమెంటరీ ప్రాతినిధ్యంలో రాష్ట్రాల వాటా తగ్గకుండా రక్షణ కల్పించాలని అన్నారు. ఈ దిశగా కేంద్రం స్పష్టమైన హామీ ఇవ్వాలని అన్నారు.ఇక దక్షిణాది వాటా తగ్గకుండా ఉంటే డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించాల్సిన అవసరం లేదనే అభిప్రాయంలో డీఎంకే కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఇటీవలి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ఆగస్టు 13వ తేదీ వరకు జరిగిన విషయం తెలిసిందే. ఆ తరువాత సభను ప్రోరోగ్ చేయాల్సి ఉండగా ఇప్పటివరకూ ఆ దిశగా ఎలాంటి చర్చ లేకపోవడంతో కేంద్రం ఏ నిర్ణయం తీసుకుంటుందో అన్న ఉత్కంఠ పెరిగింది.




# 'విద్యార్థులను అద్దెకు తెచ్చారు'.. మహారాష్ట్ర స్కూల్ తనిఖీపై అభిజీత్ దీప్కే

**ముంబై:** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, 'స్కూల్ ఠీక్ కరో' ప్రచారంలో భాగంగా మహారాష్ట్ర లాతూర్ జిల్లాలోని ఔసా ప్రాంతంలో ఉన్న ఒక ప్రభుత్వ పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. ఆ సమయంలో ఇతర పాఠశాల విద్యార్థులను ఆ స్కూల్‌లో కూర్చోబెట్టారని ఆయన ఆరోపించారు. ) ఆ విద్యార్థుల పేర్లు స్కూల్ రికార్డులలో కూడా నమోదు కాలేదని తెలిపారు. తన





రాక గురించి తెలిసిన తర్వాతే మధ్యాహ్న భోజనం కోసం కొత్త ప్లేట్లను తెప్పించారని దిప్కే ఆరోపించారు. ఆ పాఠశాలలో తాగునీటి సౌకర్యం లేదని, తాను రావడానికి కొద్దిసేపటి ముందే మరుగుదొడ్లను శుభ్రం చేసినట్లుగా కనిపిస్తున్నదని అన్నారు. పాఠశాల ఆవరణలో మద్యం సీసాలు కనిపిం చడంతో అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నా యని ఆయన ఆరోపించారు.కాగా, ఆ ప్రభుత్వ స్కూల్‌లోని విద్యార్థులు 'జంతువుల కంటే అధ్వాన్నమైన' పరిస్థితుల్లో జీవిస్తున్నారని అభిజీత్ దిప్కే వ్యాఖ్యానించారు. 'ఒక మంత్రి కుక్కకు కూడా విద్యార్థుల కంటే మెరుగైన సౌకర్యాలు లభిస్తాయి. పదేళ్లుగా కారుతున్న పైకప్పులను బాగు చేయలేకపోయినా లేదా బెంచీల కొరతను తీర్చలేకపోయినా, ప్రభుత్వం అసలు ఏం సాధించినట్లు?' అని ప్రశ్నించారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మంత్రి దాదా భూసే రాజీనామా చేయాలని దిప్కే డిమాండ్ చేశారు. ఆ ప్రాంతంలోని పాఠశాలల దుస్థితికి బాధ్యులైన, అధికారిక పర్యటనల పేరుతో అందుబాటులో లేని బ్లాక్ విద్యాశాఖ అధికారులను ఎనిమిది రోజుల్లోగా సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# యువతే టార్గెట్.. రాహుల్ గాంధీ రాజకీయ వ్యూహంలో కొత్త మార్పు!

**న్యూ ఢిల్లీ :** పెద్ద సభలు.. భారీ ప్రసంగాలు.. రాజకీయ నినాదాలు. ఇలాంటి సంప్రదాయ ప్రచారానికి భిన్నంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పుడు యువతతో నేరుగా మాట్లాడుతున్నారు. ముఖ్యంగా జనరేషన్–జెడ్ (జెన్–జీ), యువ తులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారితో ముఖాముఖి చర్చిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగానూ అదే తరహా సంభాషణకు ప్రాధా న్యం ఇస్తున్నారు.విద్యార్థుల సమస్యల నుంచి. .యువతను చేరుకునే ఈ ప్రయత్నం 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంతో మరింత ఊపందు కుంది. పోటీ పరీక్షల ఒత్తిడి, పేపర్ లీకులు, విద్యా వ్యవస్థలో జాప్యం వంటి సమస్యలపై ఇందులో చర్చలు జరిగాయి. కోటా, డెహ్రా డూన్, ప్రయాగ్‌రాజ్ వంటి కేంద్రాల్లో మొదలైన ఈ కార్యక్రమం క్రమంగా విస్తరించింది. యువతులపై ప్రత్యేక దృష్టిఇటవల పూణెలో జరిగిన కార్యక్రమాల్లో రాహుల్ గాంధీ యువత ుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. కెరీర్‌లో ఎదురయ్యే అడ్డంకులు, భద్రత, ఉద్యోగ ప్రదేశాల్లో



పరిస్థితులు, కుటుంబం, సమాజం విధించే ఆంక్షలపై వారితో మాట్లా డారు.సమాజం తమను ఎలా చూస్తోంది? భయాన్ని ఎలా ఉపయోగిస్తున్నారు? ఎలాంటి హింసను ఎదుర్కొంటున్నారు? అది ఎక్కడ జరుగుతోంది? పంచుకోవాలని రాహుల్ కోరారు.వ్యక్తిగత అనుభవాలే చర్చకు బాటమహిళా సహచరులు పంచుకున్న వ్యక్తిగత అనుభవాలను కూడా రాహుల్ గాంధీ చర్చకు తీసుకొచ్చారు. శ్రద్ధ పేరుతో నియంత్రణ, చిన్న వయసులో పెళ్లి, పితృస్వామ్య భావజాలం, నైతిక పోలిసింగ్, భద్రత, వైద్య సదుపాయాల కొరత, వ్యక్తిగత నిర్ణయాలపై ఆంక్షల వంటి అంశాలు చర్చకు వచ్చాయి.సోషల్ మీడియాలో కొత్త పంథాడిజిటల్ వేదికల్లోనూ ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రశ్నలు–సమాధానాలు, రీల్స్ వంటి సులభమైన ఫార్మాట్లతో యువతను చేరుకుంటున్నారు. గిగ్ ఎకానమీలో ఉద్యోగ భద్రత, మానసిక ఆరోగ్యం వంటి ఆధునిక సమస్యలపై మాట్లాడుతున్నారు.రాహుల్ గాంధీ వ్యూహంలో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అన్నారు. భారీ ప్రసంగాల నుంచి నేరుగా సంభాషణ వైపు ఆయన అడుగులు వేస్తున్నారు. యువత ఏం ఆలోచిస్తోంది? ఏ సమస్యలను ఎదుర్కొంటోంది? తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయ సంభాషణను ఏకపక్ష ప్రసంగం నుంచి రెండు వైపుల చర్చగా మార్చడమే ఈ వ్యూహం లక్ష్యంగా కనిపిస్తోంది.

# జ్యుడీషియల్ సర్వీస్‌కు ప్రాక్టీస్ ఏడాదినే.సుప్రీం కీలక నిర్ణయం

**న్యూ ఢిల్లీ :** జ్యుడీషియల్ సర్వీస్‌లోకి ప్రవేశించడానికి ఉండాల్సిన న్యాయవాద వృత్తి అనుభవం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. మూడేళ్ల ప్రాక్టీస్‌ను ఏడాదికి కుదిస్తూ సుప్రీంకోర్టు సవరణ చేసింది. మూడేళ్ల ప్రాక్టీస్ నిబంధనను తొలగించాలన్న అభ్యర్థనను పూర్తిగా తోసిపుచ్చనప్పటికీ, యువ న్యాయవా దులు ఎదుర్కొంటున్న ఇబ్బందిని దృష్టిలో ఉం చుకుని మార్పులు చేసింది.చీఫ్ సూర్య కాంత్, జస్టిస్ ఆగస్ట్ జార్జ్ మసీహ్, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. ఈ అంశంపై జస్టిస్ వినోద్ చంద్రన్ భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు. సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పోస్టుల ప్రత్యక్ష నియామకాలకు కనీస అనుభవం ఉండాలన్న ప్రాథమిక ఉద్దేశాన్ని సమర్థిస్తూనే, నిబంధనలు కఠినంగా ఉండి



యువ లా గ్రాడ్యుయేట్లకు ఇబ్బంది కలగకూడదని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.ముఖ్యమైన మినహాయింపులు:మే 20, 2025 నుంచి మార్చి 31, 2027 మధ్య వెలువడే సివిల్ జడ్జి పరీక్షల నోటిఫికేషన్లకు హాజరయ్యే లా గ్రాడ్యుయేట్లకు ఎటువంటి ప్రాక్టీస్ అనుభవం లేకపోయినా దరఖాస్తు చేసుకునేందుకు సుప్రీంకోర్టు మినహాయింపునిచ్చింది. ఈ కాలంలో ఎంపికైన అభ్యర్థులు నేరుగా ట్రైయినీ జుడిషియల్ ఆఫీసర్లుగా నియమితులవుతారు. అలానే వీరు స్టేట్ జుడిషియల్ అకాడమీలో ఒక సంవత్సరం పాటు శిక్షణ పొందాలి.ఆ తర్వాత ఒక సంవత్సరం పాటు ట్రక్చర్డ్ లా క్లర్క్‌షిప్ చేయాల్సి ఉంటుంది. ఇందులో మొదటి ఆరు నెలలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి లేదా హయ్యర్ జుడిషియల్ సర్వీస్ సభ్యుల పర్యవేక్షణలో, తర్వాతి ఆరు నెలలు హైకోర్టు సిట్టింగ్ జడ్జిల పర్యవేక్షణలో క్లర్క్‌షిప్ పూర్తి చేయాలి. శిక్షణ కాలంలో జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ స్థాల వేతనంలో సగానికి సమానమైన గౌరవ వేతనం అందుకుంటారు.2027 ఏప్రిల్ 1 లేదా ఆ తర్వాత వెలువడే నోటిఫికేషన్ల ద్వారా సివిల్ జడ్జిలుగా ఎంపిక కావాలనుకునే అభ్యర్థులు కనీసం ఒక సంవత్సరం పాటు చురుకైన న్యాయవాద వృత్తి అనుభవాన్ని కలిగి ఉండాలి. దీనిని ధ్రువీకరణ పత్రం ద్వారా సరిచూస్తారు. ఎంపికైన తర్వాత పైన పేర్కొన్న విధంగా ఒక సంవత్సరం అకాడమీ శిక్షణ, ఒక సంవత్సరం క్లర్క్‌షిప్ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ శిక్షణ కాలం పరిపూర్ణంగా ముగిసిన తర్వాతే వారు రెగ్యులర్ పోస్టుల్లో నియమితులై పూర్తి స్థాయి వేతన శ్రేణిని అందుకుంటారు.న్యాయ వ్యవస్థలో ప్రవేశించే ముందు అభ్యర్థులకు వృత్తిగత అనుభవం ఉండాలనే తలంపుతో పాటు, అకస్మాత్తుగా విధించిన కఠిన నిబంధనల వల్ల మహిళలు, దివ్యాంగులు మరియు యువ లా గ్రాడ్యుయేట్లు నష్టపోకూడదనే ఉద్దేశంతో ఈ మధ్యేమార్గాన్ని ఎంచుకున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# 'నాకు ఓటేయని వారి కడుపులో పురుగులు పడతాయ్

**ఉత్తరాఖండ్:** ఉత్తరాఖండ్‌కు చెందిన బీజేపీ మాజీ ఎమ్మెల్యే సంజయ్ గుప్తా సంచలన కామెంట్స్ చేశారు. ఎవరైనా తాను తెప్పించిన నీళ్లు తాగి తనకు ఓటేయకపోతే వారి కడుపులో పురుగులు పడతాయని వ్యాఖ్యానించారు. తన పుట్టినరోజు వేడుకల సందర్భంగా భారీ జనసమూహన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కామెంట్లపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. పార్టీ శ్రేణులు, అభిమానులు సమర్థిస్తుండగా, విపక్షాలు తప్పు పడుతున్నాయి.గ్రాండ్‌గా మాజీ ఎమ్మెల్యే బర్త్ డే సెలబ్రేషన్స్ హరిద్వార్ జిల్లాలోని లక్సర్ నియోజకవర్గంలో బీజేపీ మాజీ ఎమ్మెల్యే సంజయ్ గుప్తా పుట్టినరోజు వేడుకలు ఆగస్టు 20న ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గుప్తా మద్దతుదారులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే మాజీ మంత్రి స్వామి యతీశ్వరానంద్, అఖాడా పరిషత్ అధ్యక్షుడు శ్రీమహంత్ రవీంద్రపురి కూడా ఈ వేడుకలకు హాజరయ్యారు. వీరందరూ సంజయ్ గుప్తాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సంజయ్ గుప్తా తాను పదవిలో



ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. అయితే ప్రసంగం మధ్యలో ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి.సంజయ్ గుప్తా కామెంట్లపై భిన్నాభిప్రాయాలుతన హయాంలో లక్సర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి సంజయ్ గుప్తా మాట్లాడారు. తాగునీటి సమస్యను పరిష్కరించడానికి వాటర్ ట్యాంకులను నిర్మించి, ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందేలా చూశానని పేర్కొన్నారు. గతంలో 20 అడుగుల లోతులో కలుషిత నీరు మాత్రమే లభించేదని, కానీ తాను ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించానని గుర్తుచేశారు.

# రెండు నౌకలు హైజాక్ .. 22 మంది భారతీయులు క్షేమం

**న్యూఢిల్లీ:** రెండు నౌకలను పైరేట్స్ హైజాక్ చేశారు. ఆ నౌకల్లో 22 మంది భారతీయులు ఉన్నారు. యెమెన్, సోమాలియా తీరాల్లో ఆ నౌకలను హైజాక్ చేసినట్లు సీనియర్ షిప్పింగ్ మినిస్ట్రీ అధికారి ఒకరు చెప్పారు. ఆయిల్ ట్యాంకర్‌తో ఎరిత్రియాకు వెళ్తున్న ఎంటీ సిబు 1 నౌకలో సుమారు 20 మంది సిబ్బంది ఉన్నారు. దీంట్లో 16 మంది భారతీయులు అని తెలిసింది. అయితే గల్ఫ్ ఆఫ్ ఎడన్ వద్ద సముద్ర దొంగలు ఆ నౌకను హైజాక్ చేసినట్లు గుర్తించారు. ఆగస్టు 20వ తేదీన యెమెన్ తీరానికి సుమారు 30 నాటికల్ మైళ్ల దూరంలో ఈ ఘటన జరిగింది. కెమెరూన్‌కు వెళ్తున్న మరో కార్గో షిప్‌ను కూడా పైరేట్స్ హైజాక్ చేశారు. సోమాలియాలోని పుంట్‌ల్యాండ్ కోస్టు వద్ద ఆగస్టు 17వ తేదీన ఈ ఘటన జరిగింది. 10 మంది ఉన్న ఆ నౌకలో ఆరుగురు భారతీయులే. అయితే తాజా సమాచారం ప్రకారం రెండు నౌకలకు చెందిన భారతీయులు క్షేమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.



# సీజేపీకి భారీ షాక్ - అ పార్టీ కన్వీనర్ అశుతోశ రంకా బృందంపై ఎటాక్

**రాజస్థాన్:** రాజస్థాన్‌లోని జైపూర్‌లో రాంపురా –కన్వర్‌పురా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల దుస్థితిని పరిశీలించేందుకు వెళ్లిన కార్యకర్తలకు, గ్రామస్తులకు మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. పాఠశాల వద్దకు చేరుకున్న సీజేపీ సహ కన్వీనర్ అశుతోశ్ రంకా, ఇతర కార్యకర్తలను గ్రామస్థులు అడ్డుకోవడంతో వివాదం పెరిగి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సీజేపీ కార్యకర్తలపై దాడి చేసి, వారి వాహనాల అద్దాలు ధ్వంసం చేశారు అక్కడి గ్రామస్థులు. అనంతరం సీజేపీ కార్యకర్తలను అక్కడి నుంచి తరిమి కొట్టారు.అయితే, తమ కార్యకర్తలపై దాడి చేయడమే కాకుండా తమను ఉగ్రవాదులు, నక్సలైట్లు అని దూషించారని సీజేపీ నాయకురాలు శివాంగి శర్మ ఆరోపించారు. పిల్లల విద్యా హక్కుల కోసం పోరాడుతున్న తమను బయటి



వ్యక్తులుగా చూడటం సరికాదన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకోవడంలో పోలీసులు విఫలమయ్యారని సహ కన్వీనర్ అశుతోశ్? రంకా విమర్శించారు. తమకు మద్దతు తెలిపిన మహిళలపై కూడా దురుసుగా ప్రవర్తించారని ఆయన ఆరోపించారు. తమపై దాడికి పాల్పడినవారిపై 48 గంటల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఇంతలో రాజస్థాన్‌లో ఏం జరుగుతోంది? అని ప్రశ్నిస్తూ, సీజేపీ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే ఎక్స్? వేదికగా స్పందించారు. బీజేపీ గూండాలు అశుతోశ్, ఇతర సీజేపీ వాలంటీర్ల ప్రాణాలు తీయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇలా ంటి దాడులను రాజస్థాన్ పోలీస్ ఎలా అను మతిస్తుంది అని ప్రశ్నించారు."అశుతోశ్?పై జరిగిన దాడి బీజేపీ భయాన్ని సూచిస్తోంది. పేద పిల్లల పాఠశాలలు మెరుగుపడితే, ప్రజలు తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం మొదలుపె డతారనే భయం వారికి ఉంది. ఒక పశువుల పాకలో నడుస్తున్నట్లుగా చెబుతున్న ప్రభుత్వ పాఠశాల దుస్థితిని బయటపెట్టడానికి వెళ్లినప్పు డు అశుతోశ్, అతడి బృందాన్ని లక్ష్యం గా చేసు కుని దాడి చేశారు. వారిపై రాళ్లు రువ్వి, వాహ నాలను ధ్వంసం చేశారు. ఈ దాడిలో ఒక వాలంటీర్ గాయపడ్డారు. తాగునీరు, మరుగ ుదొడ్ల వంటి కనీస సౌకర్యాలు ప్రభుత్వ పాఠశా లల్లో లేనప్పుడు ఎవరూ పట్టించుకోరు, కానీ ప్రభుత్వం వైఫల్యాలను ఎవరైనా బయటపెట్టిన వెంటనే వారిపై దాడులు జరుగుతాయి. పేద పిల్లల కోసం మెరుగైన పాఠశాలలు, మెరుగైన భవిష్యత్తు కోసం గళం విప్పుతూనే ఉంటాము."

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.